నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
శనివారం | మే 04, 2024 | www.navatelangana.com

అదనపు ఈవీఎంల సప్లమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి : కలెక్టర్



నవతెలంగాణ-వరంగల్

రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో అదనపు ఈవీఎం ల సప్లమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి పి.ప్రావీణ్య పేర్కొన్నారు.లోకసభ ఎన్నికల నేపథ్యంలో వరంగల్ పార్లమెంట్ స్థానానికి 42 మంది పోటీలో ఉన్నందున ఎన్నికల సంఘం కేటాయించిన అదనపు ఈవీఎంలకు నియోజకవర్గాల వారీగా వరంగల్ తూర్పు, వర్ధన్నపేటలోని పోలింగ్ కేంద్రాలకు 3 బీయులు, నర్సంపేటకు 3 బీయుల చొప్పున బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యునిట్లు, వి.వి.ప్యాట్ల సప్లమెంటరీ రాండమైజేషన్‌ను ఈఎంఎస్ వారు రూపొందించిన సాఫ్ట్ వేర్‌ను వినియోగిస్తూ ఆన్‌లైన్‌లో జిల్లా ఎన్నికల అధికారి శుక్ర వారం ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని వరంగల్ తూర్పు, వర్ధన్నపేట, నర్సంపేట అసెంబ్లీ నియోజకవర్గాలకు 792 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి మొత్తం బ్యాలెట్ యూనిట్లు 2615 బీయులు అవసర ముండగా మొదటి రాండమైజేషన్ ద్వారా 988, సప్లమెంటరీ రాండమైజేషన్ ద్వారా1627బియు లు, మొదటి రాండమైజేషన్ ద్వారా 988, కంట్రోల్ యూనిట్స్ (125శాతం), మొదటి రాండమైజేషన్ ద్వారా వివి ప్యాడ్స్ (140 శాతం) 1108 లను ఎన్నికల నిబంధనల మేరకు కేటాయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి, ఆర్డీఓలు కృష్ణవేణి, సిదం దత్తు, ఎన్నికల పర్యవేక్షకులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈవి శ్రీనివాస్, అమరెందర్‌రెడ్డి, ఇండ్లనాగేశ్వరరావు, ఫైజోద్దీన్‌లు పాల్గొన్నారు.

వరంగల్ పార్లమెంటులో కొత్త ఓటర్లు 50 వేల మంది

- పాలకుర్తిలో అత్యధికం.. వరంగల్ తూర్పులో అత్యల్పం



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్ పార్లమెంటు (ఎస్సీ) నియోజకవర్గంలో 18-19 ఏండ్ల వయసున్న కొత్త ఓటర్లు 50 వేల 61 మంది వున్నారు. ఇందులో పురుషులు 27 వేల 794 మంది, మహిళలు 22వేల 264 మంది వున్నారు. అత్యధికంగా కొత్త ఓటర్లు నమోదు చేసుకున్న నియోజకవర్గం పాలకుర్తి నియోజకవర్గం కావడం గమనార్హం. పాలకుర్తిలో 8,725 మంది కొత్త ఓటర్లు తమ ఓటు హక్కును నమోదు చేసుకున్నారు. పాలకుర్తి తరువాత భూపాలపల్లి నియోజకవర్గంలో అత్యధికంగా కొత్త ఓటర్లు తమ ఓటు హక్కును నమోదు చేసుకున్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలో కొత్త ఓటర్లు 8 వేల 2 ఓటర్లున్నారు. అత్యల్పంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలో కేవలం 6,038 మంది కొత్త ఓటర్లు మాత్రమే వున్నారు.

వరంగల్ పార్లమెంటు నియోజకవర్గంలో తాజాగా 50 వేల 61 మంది కొత్త ఓటర్లుగా తమ ఓటు హక్కును నమోదు చేసుకున్నారు. పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో అత్యధికంగా పాలకుర్తిలో కొత్త ఓటర్లు పెద్ద సంఖ్యలో ఓటు హక్కును నమోదు చేసుకున్నారు. అత్యల్పంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలో తక్కువ మంది కొత్త ఓటర్లు నమోదయ్యారు. ఎన్నికల సంఘం, అధికార యంత్రాంగం పలు ప్రచార కార్యక్రమాలను నిర్వహించి 18 ఏండ్ల వయస్సు నిండిన వారిని ఓటు హక్కును నమోదు చేయించుకోవాలని పెద్ద ఎత్తున ప్రచారం చేసిన విషయం విధితమే.

ఈ క్రమంలో ఈ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో అత్యధికంగా కొత్త ఓటర్లు పాలకుర్తి నియోజకవర్గంలో 8,725 మంది ఓటు హక్కును పొందారు. అనంతరం భూపాలపల్లి జిల్లా 8,002 మంది కొత్త ఓటర్లు, మూడోస్థానంలో వర్ధన్నపేట (ఎస్సీ) నియోజకవర్గంలో 7,685 మంది కొత్త ఓటర్లు జాబితాలో చేరారు.

పాలకుర్తిలో అత్యధికంగా 8,725 మంది కొత్త ఓటర్లు

వరంగల్ పార్లమెంటు నియోజకవర్గంలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో అత్యధికంగా పాలకుర్తి నియోజకవర్గంలోనే 8,725 మంది కొత్త ఓటర్లు నమోదు కావడం విశేషం. వీరంతా 18-19 ఏళ్ల వయస్సుండి కొత్తగా ఓటు హక్కును నమోదు చేయించుకున్నావారు.

ఇందులో పురుషులు 4,942 మంది, 3,782 మంది మహిళలున్నారు. రెండోస్థానంలో భూపాలపల్లి నియోజకవర్గంలో 8,002 మంది కొత్త ఓటర్లున్నారు. ఇందులో పురుషులు 4,449 మంది, మహిలలు 3,553 వున్నారు. మూడో స్థానంలో వర్ధన్నపేట (ఎస్సీ) నియోజకవర్గంలో 7,685 మంది కొత్త ఓటర్లున్నారు. ఇందులో పురుషులు 4,298 మంది, మహిళలు 3,387 మంది వున్నారు. అత్యల్పంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలో 6,038 మంది కొత్త ఓటర్లు మాత్రమే వున్నారు.

నియోజకవర్గం	పురుష ఓటర్లు	మహిళా ఓటర్లు	ఇతరులు	మొత్తం
స్టేషన్‌ఘన్‌పూర్(ఎస్సీ)	3,982	3,059	0	7,041
పాలకుర్తి	4,942	3,782	1	8,725
పరకాల	3,496	2,706	0	6.202
వరంగల్ పశ్చిమ	3,279	3,088	1	6,368
వరంగల్ తూర్పు	3,348	2,689	1	6038
వర్ధన్నపేట (ఎస్సీ)	4,298	3,387	0	7,685
భూపాలపల్లి	4,449	3,553	0	8002
మొత్తం	27,794	22,264	3	50,061

ప్రజాస్వామ్య, లౌకికవాదానికి మోడీ వ్యతిరేకి

- బీజేపీ గెలిస్తే దేశ మనుగడకే ప్రమాదం
- టీపీసీసీ కార్యదర్శి మహమ్మద్ అయుబ్



నవతెలంగాణ-కాశిబుగ్గ

ప్రజాస్వామ్యానికి, లౌకిక వాదానికి వ్యతిరేకి అయిన బీజేపీని రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని టీపీసీసీ కార్యదర్శి మహమ్మద్ అయూబ్ పిలుపునిచ్చారు. 13వ డివిజన్ కార్పొరేటర్ సురేష్‌జోషి ఆధ్వర్యంలో శుక్రవారం దేశాయిపేటలోని దళిత రత్న డాక్టర్ జన్ను పరంజ్యోతి ఇంటి నుండి కాంగ్రెస్ పార్లమెంటు అభ్యర్థి కడియం కావ్య గెలుపు కోరుతూ ఇంటింటికి ప్రచారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హాజరైన అయూబ్ మాట్లాడుతూ రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే అంతిమ లక్ష్యంగా ప్రతికాంగ్రెస్ కార్యకర్త కష్టపడి కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్13వ డివిజన్ అధ్యక్షుడు బొట్ల ప్రసాద్, క్యాతం శ్రీను, సామల భాస్కర్, ఏలియా, మధు,రాజశేఖర్, సంజయ్, శ్రీను, సునీత, శోభ, ప్రమీల, శ్రీలత, ప్రభావతి, వినోద, చైతన్య లక్ష్మి, పద్మ, ఎలీషా పాల్గొన్నారు.

ప్రమాణాలు చేస్తూ మోసానికి సిద్ధమైన సీఎం



నవతెలంగాణ-సంగెం

అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసంచేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, లోకసభ ఎన్నికల్లో దేవుళ్ళమీద ఒట్లు వేస్తూ సీఎం రేవంత్‌రెడ్డి ప్రజలను మరోసారి మోసం చేయాలని చూస్తున్నారని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని చింతలపల్లి, వంజరపల్లి, కృష్ణానగర్, సంగెం, కుంటపల్లి, కాట్రపల్లి, వేంకటాపూర్ గ్రామాలలోని బీఆర్ఎస్ కార్యకర్తలతో గ్రామాలవారిగా సమీక్ష సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి దమ్ముంటే సార్వత్రిక ఎన్నికల్లో హామీ ఇచ్చిన ఆరుగ్యారెంటీలు అమలు చేసి లోకసభ ఎన్నికల్లో ఓట్లు అడగాలని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా దేవుళ్ళ మీద ప్రమాణాలు చేస్తూ ప్రజలను మళ్ళీ మోసం చేయడానికి సిఎం రేవంత్‌రెడ్డి సిద్ధమయ్యారన్నారు. బీఆర్ఎస్ గెలిస్తేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ప్రజలు విశ్వసిస్తున్నారని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు భారీ మెజా రిటీతో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గూడ సుదర్శన్ రెడ్డి, నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, పూలుగు సాగర్‌రెడ్డి, కక్కెర్ల సదానందం, దోనికేలా శ్రీనివాస్, పూజారి గోవర్ధన్, దోపతి సమ్మ య్య, ఎంపీటీసీలు సుతారి బాలకృష్ణ, గాయపు ప్రచూర్ణ భాస్కర్‌రెడ్డి, బొమ్మ పావనియుగేందర్, కో-ఆప్షన్ మెంబర్ మన్సూర్‌అలీ, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన మాజీ ఎంపీపీ



నవతెలంగాణ-చెన్నారావుపేట

గులాబీ పార్టీకి నేతలు ప్రజా ప్రతినిధులు గుడ్ బై చెబుతున్నారు. పార్లమెంట్ ఎన్నికల వేల ఒక్కొక్కరుగా కారుదిగి హస్తంతో దోస్తీ కడుతున్నారు. మండలంలోని అసెంబ్లీ ఎన్నికల ముందు కొందరు బీఆర్ఎస్ ప్రతినిధులు కాంగ్రెస్‌లో చేరిన విషయం తెలిసిందే. తాజాగా మండల పరిధిలోని జల్లికి చెందిన మాజీ ఎంపీపీ కేతిడీవీరారెడ్డితోపాటు 40 కుటుంబాలు బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో శుక్రవారం చేరారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అధ్యక్షతన నర్సంపేట పార్టీ కార్యాలయంలో వారికి పార్టీ కండువ కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మొగిలి వెంకటరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మందయాకయ్య గౌడ్,కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మధు సుధన్ రెడ్డి,మండల ఉపాధ్యాక్షులు నన్నెబొయిన రమేష్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లు సిద్దేన రమేష్, తప్పెట రమేష్, నారాయణరెడ్డి, బండి హరీష్, అంబాల రవి, జక్క వెంకన్న, బొంత శ్రీను, భూక్య సురేష్, నర్సు నాయక్, రమేష్ నాయక్, కిషన్, సుమన్, శ్రీను, బద్ర స్వామి, భద్రు, రాజు, జరుపుల కిషన్ తదితరులు పాల్గొన్నారు.

మంగళవారిపేట నుండి 15 కుటుంబాలు...

ఖానాపురం : ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో మంగళవారిపేటకు చెందిన 15 కుటుంబాలు బీఆర్ఎస్‌ని వీడి శుక్రవారం కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలోచేరిన వారికి ఎమ్మెల్యే కండువా కప్పిపార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం విభాగం స్టేట్ జాయింట్ సెక్రెటరీ మోడం ఎల్లాగౌడ్ జాతీయ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను తెలుగులో విడుదల చేసిన 5 న్యాయాలు, 25 గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్లమెంటు అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపుకోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి తక్కలపల్లి రవీందర్ రావు, మండల అధ్యక్షులు శాఖమూరి హరిబాబు, మాజీ సర్పంచ్ మంజుల-పుల్యానాయక్, గ్రామ అధ్యక్షులు కృష్ణ, నాయకులు రమేష్, లక్ష్మ, మురళి, హరీష్, నాగరాజు, వినోద్, అక్రమ్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఐటీ శిక్షణకు ఏడుగురు విద్యార్థుల ఎంపిక

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన ఏడుగురు విద్యార్థులు వరంగల్ ఎన్ఐటిలో మూడు రోజులపాటు జరిగే శిక్షణకు ఎంపికయ్యారు. ఈనెల 3 నుండి 5వరకు జరిగే యూసుఫ్ అమీద్ కెమిస్ట్రీ క్యాంప్ లో పాల్గొనే అరుదైన అవకాశం తమకు లభించినట్లు హెచ్ఎం ఎం.రంగారావు, గైడ్ టీచర్ ఇమ్మాన్యూయెల్ తెలిపారు. రసాయన శాస్త్రంలో ప్రయోగశాల కత్యాలలో వీరు తర్ఫీదు పొందనున్నారు. ఎన్ఐటి లో జరిగే కెమిస్ట్రీ క్యాంప్ లో పాల్గొంటున్న వారిలో నెక్కొండ జడ్పీ హైస్కూల్ కు చెందిన మానస, రాకేష్ ,సిద్ధార్థ, అర్చన, సరస్వతి, అబూబకర్, సిద్ధార్, రక్షితలు ఉన్నారు.

ఆలయ నిర్మాణానికి రూ.1లక్ష విరాళం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఏనుగల్ భక్తాంజనేయా స్వామి గుడి ని ర్మాణం కోసం గుడి స్లాబ్ నిర్మాణానికి అయ్యే ఖర్చు మొత్తం నకు గాను బీ ఆర్ఎస్ నాయకులు తక్కలపెల్లి భాస్కర్‌రావు-జయ దంపతులు శుక్రవా రం రూ.1లక్ష ఆలయ కమిటీ నిర్వాహకులకు అందజేశా రు. ఈ కార్ర్యమం లో హనుమాన్ భక్త మండలి సభ్యులు ధంశెట్టి నరసింగం, గూడ నరేందర్ వర్మతొర్రి లక్ష్మణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

8న వరంగల్‌కు ప్రధాని రాక

నవతెలంగాణ-వరంగల్

ఈ నెల 8న ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన నేపథ్యంలో గ్రేటర్ వరంగల్ పరిధిలోని 44 డివిజన్ లక్ష్మీపురం భారీ బహిరంగ సభకు సన్నాహాలు జరుగుతున్నాయని బీజేపీ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి అరూరి రమేష్ అన్నారు. ఉదయం 11.30 గంటలకు ప్రధాని మోడీ మామునూరు ఎయిర్‌పోర్ట్‌కు, 11.50 గంటలకు సభ ప్రాంగ ణానికి చేరుకొంటారని తెలిపారు. ఈ సభకు వరం గల్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజ కవర్గాల ప్రజలు పార్టీలకు అతీతంగా వచ్చి సభ ను విజయవంతం చేయగలరని రమేష్ కోరారు.

పోలింగ్ కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాలు కల్పించాలి

- వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య



నవతెలంగాణ-వరంగల్

ఈ నెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా పోలింగ్ కేంద్రాల వద్ద కనీస సదుపాయాలకల్పన త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు.శుక్రవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జూమ్ మీటింగ్ ద్వారా జిల్లాలోని మండలాల ఎంపీడీవోలు, తహశీల్దార్లు, ఎంపీఓలు, సెక్టార్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వైద్యాధికారులు, ఐసీడీఎస్ సూపర్వైజర్లతో పోలింగ్ కేంద్రాల వద్ద కనీస సదు పాయాల ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయా మండలాల పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్ లైట్లు, పారిశుధ్య నిర్వహణ, షేడ్‌నెట్ల ఏర్పాటు, ఫ్యాన్లు, పోలింగ్ సిబ్బందికి భోజన, వైద్య సేవలు, తదితర సదుపాయాల కల్పనపై అధికారులను కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. మే 10 నాటికి అన్నిఏర్పాట్లను సిద్ధంచేసి ఉంచాలన్నారు. ఈనెల 5వ తేదీ లోగా ఓటరు సమాచార చిట్టీల పంపిణీ వందశాతం పూర్తిచేయాలని కలెక్టర్ ప్రావీణ్య ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వద్ద వయోవృద్ధులు, దివ్యాంగులకు సరైన ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. వేసవిదృష్ట్యా పోలింగ్ కేంద్రాల వద్ద నీడ, తాగునీరు, వైద్య సేవలతో పాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచాలన్నారు. సెక్టార్ అధికా రులు పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లను పోలింగ్ కు ముందే పరిశీలించాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ కౌసల్యదేవి, డిపిఓ కల్పన, డిఎంహెచ్‌వో డాక్టర్ వెంకట రమణ, నోడల్ అధికారులు కలెక్టరేట్ పర్యవేక్షకులు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నమ్మిన రైతులను నట్టేటముంచిన కాంగ్రెస్ : పెద్ది



నవతెలంగాణ-నల్లబెల్లి

నమ్మిన రైతులను నట్టేట ముంచిన కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. మండలంలో నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం నందిగామ, రంగాపురం, రామతీర్థం గ్రామాల్లో ప్రచారం నిర్వహించి అనంతరం నందిగామలోని ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ గత 8 ఏళ్లలో ఉపాధి హామీ పనులకు ఎన్నడూ రానంత కూలీలు రావడం ఆశ్చర్యకరమని రైతులను కూలీలుగా మార్చిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందన్నారు. వ్యవసాయాన్ని ఉపాధి హామీకి అనుసంధానం చేస్తానని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు రైతులను కుదేలుచేసి కూలీలుగా మార్చిందని మాయమాటలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ కాలువల ద్వారా 50శాతం నీటిని కూడా తీసుకురాలేకపోయిందన్నారు.

సాగునీటి మళ్లింపుపై ఇప్పటి ఎమ్మెల్యేకు కనీసం అవగాహన లేకపోవడం దురదృష్టకరం,పశుపక్షాదులకు కూడా చుక్కనీరులేని పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందని విమర్శించారు. నమ్మిన రైతులను నట్టేట ముంచిన కాంగ్రెస్ పార్టీ రైతులకు బోనస్ ఇస్తానని అది కాస్త బోగస్‌గా మారిందన్నారు. ఇప్పుడు జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో రైతు లందరూ కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పి కేసీఆర్ నాయకత్వాన్ని బలపరుస్తూ బీఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవితను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పనులను నేడు కాంగ్రెస్ చేస్తున్న పనులను చూసి కాంగ్రెస్కు బుద్ధి చెప్పే విధంగా కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజారిటీతో మాలోతు కవిత ను గెలిపించాలని ప్రజలను కోరారు. మోసంతో గద్దెనెక్కి రైతులను ప్రజలను ఇబ్బందులు పెడుతున్న కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టి రాబోయే రోజుల్లో మంచిని ఆశించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పెద్ది స్వప్న, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బానోతు సారంగపాణి, ఎంపీపీ సునీత ప్రవీణ్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్ రావు, క్లస్టర్ ఇన్చార్జులు, మాజీ సర్పంచులు పాల్గొన్నారు.

ఓటు హక్కు ప్రాధాన్యతపై అవగాహన



నవతెలంగాణ-కాశిబుగ్గ

సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోని ఓసిటి ఇండోర్ స్టేడియంలో క్రీడాకారులకు ఓటు హక్కు ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్ వెల్ఫేట్ అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కోస్ రెడ్డి మల్లారెడ్డి మాట్లాడుతూ రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో ఓటింగ్ శాతాన్ని పెంచడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో 90శాతం ఓటింగ్ జరుగుతుండగా, వరంగల్ నగరంలో మాత్రం 60 శాతంలోపే ఓటింగ్ జరగడం బాధాకరమన్నారు. ఈనెల 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో ఓటర్లు అందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. మంచి ప్రజాప్రతినిధిని, మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకునేందుకు ఓటు ఒక ఆయుధం లాంటిదని, అందరం ఓటు వేస్తేనే ప్రజాస్వామ్యం పరిరక్షించబడుతుందన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నిమ్మకాయల సదానందం, నన్నపు సంజీవరావు, కార్యవర్గ సభ్యులు వెంకట మల్లు, నరసింహా రాములు, రాజమౌళి, రాజేంద్రప్రసాద్, లింగమూర్తి, వారణాసి మోహన్, భాస్కర్, కాశిబుగ్గ సీనియర్ సిటిజన్ మిత్రులు, వాకర్ అసోసియేషన్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

విద్యుత్ ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-పర్వతగిరి

ప్రతీ ఒక్కరూ విద్యుత్ ప్రమాదాల అప్రమత్తంగా ఉండాలని నివారణ కోసం తగు జాగ్రత్తలు తీసుకోవాలని పర్వతగిరి ఏడిఈ చంద్రమౌళి తెలిపారు. మండల కేంద్రంలోని కార్యాలయం లో శుక్రవారం గోడ పత్రికను ఆవిష్కరించారు. అనంతరం మండలంలో ఆయా గ్రామాల్లో సిబ్బందితో కలిసి విద్యుత్ వినియోగదారులకు అవగాహన కల్పించారు. ప్రతి సంవత్సరం మే 1 నుండి 7వరకు నిర్వహించు విద్యుత్ భద్రత వారోత్సవాలలో భాగంగా విద్యుత్ భద్రతపై సిబ్బంది, వినియోగదారులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.

అబద్ధాల బీజేపీని ఓడించండి

- ఆల్ ఇండియా ఒబిసి జేఏసీ చైర్మన్ సాయిని నరేందర్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

అవినీతిని అంతమొం దించి ప్రజల మధ్యనున్న ఆర్థిక అసమానతలను రూపు మాపు తమని వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చిన బీజేపీ అందుకు భిన్నంగా ప్రజలను మతంవైపు తిప్పి, ప్రజలను మత బానిసలను చేసి, మెజార్టీ ప్రజలైన హిందువులను భయంలోకినెట్టి తిరిగి అధికారంలోకి రావాలనే కుట్రలుచేస్తున్న అబద్ధాల బీజేపీని చిత్తుగా ఓడించి ఇండియా కూటమిని గెలిపించాలని ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్, న్యాయవాద నాయకుడు సాయిని నరేందర్ అన్నారు. హన్మకొండ జిల్లా కేంద్రంలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం వరంగల్ లీగల్ సెల్ నాయకుడు న్యాయవాది జగన్మోహన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన వరంగల్ పార్లమెంటుస్థాయి న్యాయ వాదుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వరంగల్ పార్లమెంటు పరిధిలోని న్యాయ వాదులు, విద్యావంతులు, మేధావులు, విద్యార్థులు, మహిళలు, కవులు కర్షకులు కడియం కావ్యను గెలిపించడంలో కీలకపాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, డాక్టర్ కడియం కావ్యలు మాట్లాడుతూ ఎన్నో త్యాగాలతో సాధించుకున్న స్వతంత్ర భారతదే శంలో గడిచిన 65 ఏళ్లలో జరగని అక్రమాలు, అణిచివేత గత 10 ఏళ్ల బీజేపీ పాలనలో జరిగిందన్నారు. మతతత్వ రాజకీయాల నుండి దేశాన్ని కాపాడి లౌకిక విలువల రాజ్యం కొనసాగాలంటే ఇండియా కూటమిని గెలిపించాలని వారు పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి, దళిత బహుజన ప్రజలకు బిజెపి పాలన నుండి పొంచివున్న ప్రమాదాన్ని మేధావులు, విజ్ఞానవంతులు ప్రజలకు వివరించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ లీగల్ సెల్ అధ్యక్షులు పొన్నం అశోక్‌గౌడ్, ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల కో ఆర్డినేటర్ న్యాయవాది దామోదర్‌రెడ్డి, రాష్ట్ర బార్‌కౌన్సిల్ సభ్యులు జయరాజ్, ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ నాయకురాలు నవికా హర్షే, చిల్ల రాజేంద్రప్రసాద్, వరంగల్, హన్మకొండ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శులు ముదశిర్, లడే రమేష్, లీగల్ సెల్ న్యాయవాదులు తోట రాజ్ కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, మహాత్మ, ఐత ప్రసాద్,మహమూద్,నీల శ్రీధర్‌రావు, కూనూరు రంజిత్‌గౌడ్ పాల్గొన్నారు.

ప్రశాంత ఎన్నికల నిర్వహణకే పోలీస్ ఫ్లాగ్‌మార్చ్

- వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



నవతెలంగాణ-వరంగల్

ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహణ కోసమే పోలీస్‌ప్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నామని పోలీస్ కమిషనర్ అంబర్‌కిషోర్ ఝా అన్నారు. స్థానిక పోలీసులతో పాటు సెంట్రల్ జోన్ పోలీసుల ఆధ్వర్యంలో మట్టేవాడ, ఇంతేజార్‌గంజ్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో పోలీస్‌కవాతు నిర్వహించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పాల్గొన్న ఈ కవాతు పోచమ్మమైదన్ నుంచి ప్రారంభమైన కవాతు మండిబజార్, చౌరస్తా, వరంగల్ రైల్వే స్టేషన్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా తమ ఓటుహక్కు వినియోగించు కోవాలని, అర్బన్ ప్రజల ఓట్లశాతం పెంచడంతోపాటు ఎన్నికలవేళ శాంతి భద్రతలపై ప్రజలకు నమ్మకం కలిగించేందుకు ఈ పోలీస్‌కవాతు నిర్వహిస్తునామని పేర్కొన్నారు. ఈ కవాతులో డీసీపీ అబ్దుల్ భారీ, ట్రైనీ ఐపిఎస్ శుభం నాగ్, సీఆర్. పీఎఫ్ డిప్యూటీ కమాండెంట్ భగత్, ఏసీపీ లు ,నందిరామ్ నాయ క్, దేవేందర్ రెడ్డి, తిరుమల్ , మూడు కంపెనీల సిఆర్పిఎఫ్, సివిల్, డిస్ట్రిక్ట్ గార్డ్స్ పోలీసులు పాల్గొన్నారు.

కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలి

- ఎంపీపీ కందగట్ల కళావతినరహరి



నవతెలంగాణ-సంగెం

ఊర చెరువులో పనిచేస్తున్న ఉపాధిహామీ పథకం కూలీల వద్దకు పోయి కడియం కావ్య చేతి గుర్తుకు ఓటువేసి భారీ మెజారిటీతోగెలిపించాలని ఎంపీపీ కందగట్ల కళావతి నర హరి శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం 2006లో జాతీయ ఉపాధిహామీపథకంను ప్రారంభించారని అన్నారు. మేనిఫెస్టోలో పాంచ్‌న్యాయ్, 5 గ్యారంటీస్ కాంగ్రెస్ గ్యారంటీ కార్డును విడుదల చేశారు. డాక్టర్ కడియం కావ్య చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మెట్టుపల్లి మల్లయ్య, మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అగపాటి రాజు, గుండేటి రాజు ఎస్సీ సెల్ కాంగ్రెస్ మండల్ యూత్ అధ్యక్షులు, మునుకుంట్ల మోహన్, పులి సాంబయ్య , మునుకుంట్ల కోటి, కెదసి సునీల్, గుండేటి రాజేష్, గుండేటి శ్రీకర్, ఉండిలా మల్లికార్జున్, నల్లతీగల రవి, మునుకుంట్ల శ్రీను, ఎండీ రియాజ్, మెట్టుపల్లి బాబు,తదితరులు పోల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన టీఏఎస్ కో-ఆర్డినేటర్

నవతెలంగాణ-కాశిబుగ్గ

కాశిబుగ్గ ప్రాంతానికి చెందిన తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కో-ఆర్డినేటర్ జన్ను భాస్కర్ శుక్రవారం హైదరాబాదులో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జన్ను భాస్కర్ మాట్లాడుతూ గత 17 సంవత్సరాలుగా వరంగల్ జిల్లాలో ఎమ్మార్పీఎస్, మాదిగ మిత్రమండలి, తెలంగాణ అంబేద్కర్ సంఘంతోపాటు అనేక దళిత ఉద్యమాలలో పాల్గొన్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలోనే దళితులకు సరైన న్యాయం దక్కుతుందని ఆపార్టీలో చేరినట్లు తెలిపారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ దుబ్బ రాము పాల్గొన్నారు.

అతుల్ కుమార్ మరణం తీరని లోటు



నవతెలంగాణ-హన్మకొండ

ఉద్యమ శిఖరం అఖిల్ కుమార్ అంజన్ మరణం రైతు పోరాటానికి మామపక్ష ఉద్యమానికి తీరనిలోటని సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి, బీకేఎంయు నాయకులు టీ.వెంకట్రాములు అన్నారు. శుక్రవారం అతూల్ కుమార్ స్మృతి సందర్భంగా అంజన్ చిత్రపటానికి వేరువేరుగా పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతూల్ కుమార్ అంజన్ ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో జన్మించి విద్యార్థి దశ నుండి ఏఐఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షుడిగా ప్రధాన కార్యదర్శి కొనసాగి దేశవ్యాప్తంగా విద్య రంగం సమస్యలపై సమశీల పోరాట చరిత్ర ఉద్యమించిన మహానేత అతూల్ కుమార్ అంజన్.. సిపిఐ పార్టీలో రాష్ట్ర నేతగా జాతీయ నేతగా జాతీయ కార్యదర్శిగా పనిచేస్తూ అనేక దశాబ్దాల చరిత్ర రైతుల సమస్యల పైన దేశవ్యాప్తంగా పోరాటంలో ముందుండేవాడని అన్నారు. ఈ కార్యక్రమంలో. డిహెచ్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, నాయకులు బిక్షపతి కొట్టపాక రవి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు వేల్పుల సారంగపాణి, ప్రధాన కార్యదర్శి జక్కు రాజు గౌడ్, అంబి సాంబయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలి

ఎన్నికల పరిశీలకులు బండారు స్వాగత్ రణ్వీర్ చంద్

నవతెలంగాణ-వరంగల్

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పై ప్రత్యేక దష్టి సారించాలని కేంద్ర సాధారణ ఎన్నికల పరిశీలకు లు బండారి స్వాగత్ రణ్వీర్ చంద్ అన్నారు. శుక్రవారం ఏఆర్ఓ, బల్దియ కమిషనర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి వరంగల్ (తూర్పు) నియోజకవర్గ పరిధిలో క్రిటికల్ పోలింగ్ కేంద్రాల స్థితి గతులతో పాటు పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన మౌళిక వసతులను పరిశీలించి సమర్ధ వంతంగా నిర్వహించడానికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కేంద్ర పరిశీలకులు సికేఎం కళాశాల ఆల్ నూర్ పాఠశాల చార్‌బౌలి వాటర్ ట్యాంక్ శంభుని పేట ప్రభుత్వ పాఠశాల శివనగర్ లోని ప్రభుత్వ పాఠశాల కౌటిల్య హై స్కూల్ ఆర్య హైస్కూల్ ప్రాంతాల్లో పోలింగ్ కేంద్రాలను కలియతిరిగి పోలింగ్ నిర్వహణకు గల స్థితి గతులను పరిశీలించారు. ఈ సందర్భంగా 33 పోలింగ్ కేంద్రా లు



12 పోలింగ్ ప్రాంతాలను పరిశీలించారు. ప్రతి పోలింగ్ కేంద్రాల్లో సమస్యా త్మక పోలింగ్ కేంద్రంగా గుర్తించడానికి గల కారణా లను ఏసిపిని అడిగి తెలుసుకున్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిధిలో గల కేసుల వివరాలను తెలియజేశారు. వరంగల్ తహశీల్దార్ గతంలో నిర్వహించిన పోలింగ్ అంశాలు నమో దైన పోలింగ్ శాతం తదితర వివరాలను తెలియజేయగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను పరి శీలకులు తెలియజేశారు.

పోలింగ్ కేంద్రాల్లో పిడ బ్ల్యూడి ఓటర్లకు వృద్దులకు ఏర్పాటు చేయాల్సిన సౌకర్యాలను తెలియజేస్తూ వేసవికాలం నేపథ్యంలోతాగునీటి సౌకర్యం తో పాటు ఓఆర్ఎస్ ప్యాకె ట్లను అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ నందీరాంనాయక్, తహసిల్దార్లు మహమ్మద్ ఇక్బాల్, నాగేశ్వరరావు, నాయబ్ తహసీల్దార్ జలపతి రెడ్డి, ఆర్ఐ కీర్తన్ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తున్న బీజేపీ

- రాహుల్ ను ప్రధాని చేయడమే లక్ష్యంగా పనిచేయాలి
- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



నవతెలంగాణ-శాయంపేట

ప్రధాని నరేంద్ర మోడీ ప్రజా సంక్షేమాన్ని పట్టించుకో కుండా, కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తూ పరిపాలన కొనసాగిస్తున్నారని, పార్లమెంటు ఎన్నికల్లో బిజెపికి ప్రజలే తగిన బుద్ధి చెప్పాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పిలుపునిచ్చారు. మండలంలోని పెద్దకోడపాక, మైలారం, శాయంపేట గ్రామాల్లో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి అధ్యక్షతన బూత్ కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించగా, ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జి ఎస్ ఆర్ పాల్గొని మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికలలో మోడీని గద్దె దించడమే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని పిలుపునిచ్చారు. బిజెపి అబద్ధాల ఫ్యాక్టరీ అని, ఓటమి భయంతో ఆ పార్టీ చెప్పే అబద్ధాలకు ప్రజలు మోసపోవద్దని కోరారు. బిజెపి ప్రభుత్వంలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ సిలిండర్లు, పప్పులు, కూరగాయల ధరలు, నిత్యవసర వస్తువుల ధరలు పెంచి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేసిందని అన్నారు. ఈ ఎన్నికలలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే దేశంలో ఉన్న అన్నివర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని సూచించారు. అనంతరం పెద్దకొడపాక గ్రామ బిఆర్ఎస్ నాయకులు రేణిగుంట్ల పథ్వీరాజ్, మంద నరేష్, కుక్కల రాజు, సంతోష్ ఎమ్మెల్యే జిఎస్ఆర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బాసాని చంద్రప్రకాష్, మాజీ సర్పంచ్ అబ్బు ప్రకాష్‌రెడ్డి, పరకాల ఏఎంసీ మాజీ చైర్మన్ పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి, నాయకులు మాచర్ల రవి, డిటీరెడ్డి, చిందం రవి, దుబాసి కృష్ణమూర్తి, తడక కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

సుధీర్ కుమార్ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి



నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో నిలిచిన మారేపల్లి సుధీర్ కుమార్ గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్తకృషి చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఏడుదొడ్ల జితేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని దౌలత్ నగర్ లో శుక్రవారం ఇస్లావత్ తండా, చెరువు కొమ్ముతండా, మూడుగ్రామల పరిధిలో బూత్‌లెవెల్ కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ లు మేడి శెట్టి రాములు, లునావత్ పంతులు నాయక్, పర్వతగిరి పీఏసీఎస్ చైర్మన్ మోటపోతుల మనోజ్ కుమార్,కల్లెడ మాజీ సర్పంచ్ చిన్నపాక శ్రీనివాస్, పర్వతగిరి మండల ఎంపిటిసి మాడుగుల, రాజు,గోరు గుట్ట తండా మాజీ సర్పంచ్ బానోతు వెంకన్న నాయక్, దౌలత్‌నగర్ మాజీసర్పంచ్ కొల్లూరి వెంకటేశ్వర్లు, నాయకులు పిండి వెంకటేశ్వర్లు, బర్ల యాకయ్య, మాలోతు దేవేందర్, సికెతండా భద్రునాయక్, బాలు, బాలాజీ, శ్రీనివాసు, జాటోత్ మున్నా, నాయకులు, అనుబంధ సంఘాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఉపాధి కూలీ రూ.400

- టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి



నవతెలంగాణ-నెక్కొండ

కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో కి వచ్చినప్పుడే ప్రజల ఇబ్బందులు తొలగిపోతాయని , ఉపాధి హామీ కూలీలకు రోజుకు రూ. 400 వేతనం చెల్లింపు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతుందని టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే మాధవరెడ్డి ఆదేశానుసారం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలిపించాలని కోరుతూ నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని రంజిత్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఉపాధి హామీ కూలీల దగ్గరికి వెళ్లి మాట్లాడుతూ టిఆర్ఎస్, బిజెపి రెండు పార్టీలు కుమ్మక్కై దేశాన్ని, రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసి ప్రభుత్వ సొమ్మును దోచుకున్నాయన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అవినీతి బిజెపి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీష్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండి శివకుమార్, చైర్మన్‌లు కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, బెజ్జంకి వెంకటేశ్వర్లు, సింగం ప్రశాంత్, కుసుమ చెన్నకేశవులు, కొల్లి సుబ్బారెడ్డి, ఈదునూరి సాయికృష్ణ, బోయిన రమేష్, చల్ల పాపిరెడ్డి, చిదురాల ఎండి అన్వర్, రావుల మహిపాల్ రెడ్డి, బొమ్మెర కొత్తకొండ గణేష్, రావుల నరసింహారెడ్డి, వడ్డే సూర్యనారాయణ, రామారపు రాము, దుర్గాల అశోక్, ముద్రబోయిన శ్రీకాంత్, దేవనబోయిన వీరస్వామి,వినయ్, బెజ్జంకి శ్రీనివాస్, కోలకనూరి శంకర్, తాళ్లూరి తిరుపతి, పోట్లపెల్లి వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

సీజీఎంగా తిరుమల్‌రావు బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

వరంగల్ సిజిఆర్ ఫ్ చైర్మన్ గా అదనపు బాధ్యతలు టెక్నికల్ మెంబర్ గా కొనసాగుతున్న కె . తిరుమల రావు నేడు సీజియం ఐపీసీ అండ్ రాక్ గా పదవీ బాధ్యతలు స్వీకరించారు . ఈ సందర్భంగా తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఇంజనీర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాలువా, పూల మొక్కతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీజియం ఆపరేషన్ కె.కిషన్, జిఎం మల్లికార్జున్ , డిఈలు బి.సామ్యానాయక్, రాంబాబు, శ్రీధరచారి, ఏడీఈలు కిరణ్, మధుకర్, అశోక్, ఈఈ, జనార్ధన్, ఏఈలు, వివిధ సంఘాల నాయకులు , ఉద్యోగులు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.



లీకేజీలమయంగా మిషన్ భగీరథ

- నగరంలో పెరుగుతున్న మంచి నీటిఎద్దడి



నవతెలంగాణ-హన్మకొండ

కలుషిత నీరు తాగడం వల్ల వచ్చే వ్యాధుల భారాన్ని తగ్గించడం కోసం, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం కోసం గతప్రభుత్వంలో సీఎం కేసీఆర్ తన మానసిక పుత్రిక అని చెప్పుకున్న మిషన్ భగీరథపథకం 2018 ఎన్నికల సందర్భంగా ఎన్నికల వరకు మిషన్ భగీరథ పథకం పూర్తిగా అమలు కాకపోతే తిరిగి ఓట్లుఅడగను అని ధీమాగా చెప్పిన కేసీఆర్‌కు ప్రజలు కూడా నమ్మి ఓట్లేశారు. కానీ కొన్నివందల కోట్ల రూపాయలతో రూపొందించబడిన మిషన్ భగీరథ పథకం అమలులో మాత్రం పూర్తిగా విఫలమైందనే చెప్పవచ్చు. ప్రధానంగా గ్రేటర్ వరంగల్ 31 డివిజన్ న్యూశాయంపేట పరిధిలో పలుచోట్ల లీకేజీలతో నీళ్ళు కలుషితమవు తున్నాయి. అవి కాకుండా వేసవికాలం కావడంతో నల్ల నీరు కూడా కేవలం ఒక గంట సేపు వదులుతున్నారు. లీకేజీల కారణంగా వచ్చిన గంటసేపు కూడా నీరు సరిగా రాక డివిజన్ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డివిజన్ పరిధిలో అనేక ప్రాంతాల్లో జిడబ్ల్యూఎంసీ ఆధ్వర్యంలో వేసిన పాత పైపులనే వా డుతున్నారు. పాత పైపులు కావడం వల్ల అనేక చోట్ల పైపులు పగిలి నీరు వృథాగా పోతున్నాయి.

గ్రేటర్ వరంగల్ మున్సిపల్‌కు అమృత్ పథకం కింద మిషన్ భగీరథ పథకానికి రూ.500 కోట్లు కేటాయించి గ్రేటర్ వరంగల్ మున్సిపల్ పరిధిలో 1,22,000 నల్లా కలెక్షన్లు మిషన్ భగీరథ ద్వారా కొత్తగా ఇచ్చారు. ఇవి కాకుండా గతంలో జిడబ్ల్యు ఎంసీ ఆధ్వర్యంలో మరో 50వేల వరకు నల్ల కనెక్షన్లు నగరంలో ఉన్నాయి. అయితే గత పదేళ్లగా రూ.500 కోట్లు ఖర్చుపెట్టిన ప్రభుత్వం అనుకున్న లక్ష్యం పూర్తిగా నెరవేర లేదు. ఇంకా అనేకచోట్ల పాత పైపులు ఉండడంతో ఆ పైపులకే కొత్త మిషన్ భగీరథ పథకం పైపులు కనెక్షన్ ఇవ్వడంతో పాతవి కొత్తవి సరిగా అమర్చ లేకపోవడంతో అనేక చోట్ల పైపులు పగిలి లీకేజీలతో నీరువృథాగా పోతుంది అదేవిధంగా లీకేజీల వల్ల నీరు కలుషితమై ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

నీరుగారిన ప్రతిరోజు నల్లా నీరు పథకం

మాజీ రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ గత ఎన్నికల ప్రచార సందర్భంలో ఎంతో ఆర్భాటంగా వరంగల్ నగరానికి ప్రతిరోజు నీరు ఇస్తామని మడికొండ సమీపంలో ప్రతిష్టాత్మకంగా మిషన్ భగీరథ పైలాన్‌ను ఆవిష్కరించారు. ఇప్పటినుండి ప్రతి రోజు నల్ల కలెక్షన్ ఇస్తామని వాగ్దానం చేశారు. కానీ అది మూన్నాళ్ల ముచ్చట అయింది. ప్రస్తుతం రోజు తప్పించిరోజు అదికూడా వేళపాల లేకుండా ఒకగంట సేపు మాత్రమే మీరు అధికారులు ఇస్తు న్నారు. ఇంకా వేసవికాలం ముందే ఉంది రోజుకు నీటి ఎద్దడి తీవ్రంకావడంతో నగర ప్రజలు నీటి ఎద్దడిని ఎలా తట్టుకోవాలో ఆలోచిస్తున్నారు..

లీకేజీలు చూడాల్సింది జిడబ్ల్యూ ఎంసీ అధికారులే : వీరస్వామి మిషన్ భగీరథ కాంట్రాక్టర్

నగరంలో 500 కోట్లతో ప్రారంభించిన మిషన్ భగీరథ పథకం కాంట్రాక్టు గత ఎన్నికల వరకే పూర్తయిందని ఈ పథకాన్ని పూర్తిగా ఇప్పుడు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కు అప్పగించామని స్పష్టం చేశారు. మాకు ఇచ్చిన లక్ష్యాన్ని పూర్తి చేశామని నగరంలో 1,22,000 కొత్త కనెక్షన్‌లు ఇచ్చామని దాదాపు గ్రేటర్ వరంగల్ పరిధిలో త్రినగరి చుట్టూ 2వేల కిలోమీటర్ల వరకు కొత్త పైపులైన్ వేశామన్నారు.

కొత్తగా వేసిన పైప్ లైన్ వరకే మిషన్ భగీరథ పథకంలో చేర్చామని పాత పైప్ లైన్ కు సంబంధించి జి డబ్ల్యు ఎం సి అధికారులే పరిశీలించాలని లీకేజీల బాధ్యత కూడా వారిదేనని తెలిపారు.

మండల సభకురాని అధికారులు ముఖ్య అతిథులా?

- మనం అటెండర్లమా ? ఫోన్ చేస్తేనే సర్వసభ్య సభకు వస్తారా ?
- గైర్హాజరైన అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం
- కలెక్టర్‌కు రిపోర్ట్ చేసి కాపీ అందించాలని ఆదేశం
- అధికారులు సీరియస్ గా పని చేయాలి
- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



నవతెలంగాణ-శాయంపేట

మండల సర్వసభ్య సమావేశానికి కో-ఆపరేటివ్ డిపార్ట్మెంట్ అధికారులు రాలేదా అని ఎమ్మెల్యే ప్రశ్నించగా, ఫోన్ చేశాను వస్తున్నారని అక్కడే ఉన్న సీనియర్ అసిస్టెంట్ చెప్పడంతో వాళ్లు చీఫ్ గెస్ట్‌లు, మనం అటెండర్లమా అని ఎమ్మెల్యే జీఎస్ఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం ఎంపీడీవో ఫణిచంద్ర అధ్యక్షతన రివ్యూ సమావేశం నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని మాట్లాడారు. చలివాగు ప్రాజెక్టు అభివద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్ పనిచేయకపోతే, 60 సి కింద కాంట్రాక్ట్ క్యాన్సల్ చేసి, ఒక్కొక్క కోటి రూపాయలు చొప్పున సబ్ కాంట్రాక్టు ఇప్పించి జూన్ వరకు పనులు పూర్తి చేయాలన్నారు. చెరువులో మట్టిని రైతుల పొలాల్లో పోసుకోవడానికి ఫీట్ న్నర వరకు మట్టి తీయడానికి అనుమతి ఇవ్వాలని ఆదేశించారు. అధిక వర్షాలతో భూపాలపల్లి నియోజక వర్గంలో 124 చెరువులు కొట్టుకుపోగా 55 కోట్లతో చెరువు మరమ్మత్తు పను లకు నిధులు మంజూరు చేయించానని, వర్షాకాలంలో పనులు పూర్తి చేయించాలని ఆదేశించారు. మండలంలో బీటీ రోడ్డు 17 కిలోమీటర్ల ప్యాచ్ వర్క్ రోడ్డుకు 30 కోట్లతో ప్రపోజల్ పంపామని సంబంధిత అధికారులు ఎమ్మెల్యే దష్టికి తీసుకెళ్లగా, స్పందించిన ఎమ్మెల్యే ఎక్కడ ప్రాబ్లం ఉన్న చెప్పాలని, ఫైల్ మూవ్ చేయించి నిధులు మంజూరు చేయిస్తానని అన్నారు.

ఎన్నికల కోడ్ తో సంబంధం లేకుండా పాత పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. త్రాగునీటి సమస్య తలెత్తకుండా బావులలో పూడికతీత పనులు చేయించాలని ఆదేశించారు. గ్రామపంచాయతీ నిధులతో చేతిపంపుల మరమ్మత్తు చేయించాలని, భూపాలపల్లి నియోజకవర్గానికి 10 కోట్ల నిధులు కేటాయించగా, శాయంపేట మండలానికి మూడు కోట్లు నిధులు కేటాయించినట్లు తెలిపారు. పంచాయతీరాజ్ శాఖలో బ్రిడ్జి నిర్మాణానికి ఐదు కోట్ల నిధులు మంజూరయ్యాయని, టెండర్ కాల్ ఫర్ చేసి పని పూర్తి చేయించాలని ఆదేశించారు.

శాయంపేటకు అంబులెన్స్ కోసం రూ.30 లక్షల నిధులు కేటాయించానని, జి ల్లా వైద్యాధికారితో మాట్లాడి ఎన్నికల కోడ్ పూర్తయ్యేలోపు అంబులెన్స్ రెడీగా ఉండేలా ఫాలో అప్ చేయాలని పిహెచ్‌సి డాక్టర్ సాయికృష్ణను ఆదేశించారు. మండల సభకు రాని అధికారులపై కలెక్టర్కు లేఖ రాసి పంపాలని ఎంపీడీవోను ఆదేశించారు. సంబంధిత కాపీని తనకు ఇస్తే తన లెటర్ హెడ్ మీద సంబంధిత సెక్రటరీ, మంత్రికిలేఖ రాసి అధికారులపై చర్య తీసుకుంటానని హెచ్చరించారు. అధికారులు సీరియస్‌గా పని చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో తహసిల్దార్ సుభాషిని, అధికారులు పాల్గొన్నారు.

ఉపాధి హామీని తెచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే

నవతెలంగాణ-నడికూడ

వరంగల్ పార్లమెంట్ ఎన్నికల ఇన్చార్జి పరకాల శాసనసభ్యులు దేవుని ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని నిర్వహించారు. వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య గెలుపుకు కషి చేయాలని ఉపాధిహామీ కూలీల వద్దకు వెళ్లి ప్రచారం నిర్వహించి వారితో ముచ్చటించి చెయ్యి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో కడియం కావ్య ని గెలిపించాలని కోరారు, అనంతరం ఎండలో పనులు నిర్వహిస్తున్న కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్ మాట్లాడుతూ పల్లెల్లో ప్రజలందరికి ఉపాధి కల్పించి ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు 2006లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభించిందని అన్నారు.100 రోజుల పనిని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొస్తే ఇప్పుడున్న బీజేపీ ప్రభుత్వం 40 రోజులకు దిగజార్చిందని అన్నారు. పల్లెల్లో పేదల కడుపు నింపటంలో ఉపాధి హామీ పథకం ప్రధానమైందని వంద రోజుల పని దినాలతో కోట్లాది మంది పేదలు సంతోషంగా ఉన్నారని అన్నారు. ఇలాంటి మహోన్నతమైన పథకాల రూపకల్పన చేసిన కాంగ్రెస్ పార్టీని కేంద్రంలో గెలిపించుకొని రాహుల్ గాంధీని ప్రధానిగా చెసుకుందామని మరెన్నో పథకాలను పేదలకు కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధానకార్యదర్శి కుడ్ల మలహాల్ రావు, జడ్పీటీసీ సుమలత -కరుణాకర్, నడికూడ గ్రామా కమిటీ అధ్యక్షులు తాళ్ల నవీన్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అప్పం కుమారస్వామి,గ్రామా కమిటీ మహిళా అధ్యక్షురాలు తరాబాయి,గ్రామా కమిటీ ప్రధానకార్యదర్శి జీలా శ్రీనివాస్,వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపెల్లి యుగేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



పీచరలో కాంగ్రెస్ నేతల ఇంటింటా ప్రచారం



నవతెలంగాణ-వేలేరు

కాంగ్రెస్ పార్టీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య ను గెలిపించాలని కోరుతూ మండలంలోని పీచరలో కాంగ్రెస్ మండల ఇన్చార్జి మల్కిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, గుజ్జుల రామ్ గోపాల్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ కీర్తి వెంకటేశ్వర్లు, రఘునాయకుల ప్రమోద్ రెడ్డి, పీచర గ్రామ అధ్యక్షులు మంతపూరి రాజు, ఎంపీటిసి సంపత్,5,6,7,8 బూత్‌ల ఇంచార్జి ల సారథ్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జీ సింగపురం ఇందిరల ఆదేశాల మేరకు చేపట్టిన ఈ కార్యక్రమంలో నాయకులు బైరబోయిన గట్టయ్య మారబోయిన నాగరాజు,బైరబోయిన సుధాకర్,పెద్ది నగేష్, వెల్దింగ్ రాజు, వెంకట్రాజం, శివరాత్రి రవి,నీలం శ్రీకాంత్, నకిర్త రాజు, మంతపూరి శ్రీను, గోల్లేనా శ్రీను, రహీం, గడ్డే మనోహర్, గుండెల్లి అనిల్,వేముల సూరయ్య, ఆవునూరి మల్లయ్య,రామంచ సుధాకర్,నెంబర్ మల్లయ్య,మంతపూరి అశోక్,విజేందర్, సంపత్, రమేష్ తదితరలు పాల్గొన్నారు.

మండలంలో కాంగ్రెస్ ముమ్మర ప్రచారం

దామెర : మండలంలో పార్లమెంట్ ఎన్నికలు ఈనెల 13న జరగనున్న నేపథ్యంలో మండలంలోని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా కడియం కావ్య గెలుపును కాంక్షిస్తూ ఒగ్లాపూర్, దామెర, ఊరుగొండ, వెంకటాపూర్ సింగరాజు పల్లి ,పులకుర్తి ,దుర్గంపేట, సీతారాంపురం, ముత్యాలపల్లి మొదలైన అన్ని గ్రామాలలో ప్రచార హోరు మొదలైనది. సీఎం రేవంత్ రెడ్డి చేపడుతున్న ఆరు గ్యారెంటీ లను అమలు పరుస్తున్న తీరును మండల పార్టీ అధ్యక్షుడు మన్నెం ప్రకాష్ రెడి, దామర శంకర్ కిన్నరకోటిల ఆధ్వర్యంలో ప్రజలకు వివరిస్తూ గ్రామాల్లోని అధ్యక్ష కార్యదర్శులతోపాటు బూతు లెవెల్ కార్యకర్తలు ప్రచారా లను గ్రామాల్లో చేపట్టారు. యువకులు రైతులు మహిళలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికునివలే పనిచేయాలని అన్నారు.

కోరం లేక మండల సభ వాయిదా

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట మండల సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపిటిసిల కోరం లేకవాయిదా పడినట్లు ఎంపీడీవో ఫణిచంద్ర తెలిపారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం ఎంపీడీవో ఫణిచంద్ర అధ్యక్షతన సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయగా శాయంపేట, పత్తిపాక ఎంపీటీసీలు బాసాని చంద్రప్రకాష్, గజ్జి ఐలయ్య మాత్రమే హాజరయ్యారు. 12 మంది ఎంపీటీసీలకు గాను ఇద్దరు ఎంపీటీసీలు మాత్రమే హాజరు కావడంతో తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ చట్టం-2018 నియమ నిబంధనల ప్రకారం ఎంపిటిసి సభ్యుల కోరం పూర్తిగా హాజరు కాకపోవడంతో సర్వసభ్య సమావేశాన్ని వాయిదా వేసినట్లు ఎంపీడీవో ప్రకటించారు.

వయోవృద్ధులకు ఉచిత ఆరోగ్య శిబిరం



నవతెలంగాణ-దామెర

మండలంలోని లాదెళ్లలో హనుమకొండ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హనుమకొండ మొబైల్ మెడికేర్ యూనిట్ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామీణ ఆరోగ్య కేంద్రంలో వయోవృద్ధులకు ఉచిత ఆరోగ్య సంచార వైద్య శిబిరం రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పి.విజయచందర్ రెడ్డి వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ గౌడ్, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి ఆదేశానుసారము రెడ్ క్రాస్ పాలకవర్గ సభ్యులు పి.శ్రీనివాస్ బిల్ల రమణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 60ఏళ్లు పైబడిన వారికి సంచార వైద్య సేవల ద్వారా వృద్ధులకు బీపీ,షుగర్ రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందిస్తున్నామని తెలిపారు. ఈ ఆరోగ్య శిబిరంలో డాక్టర్ జి.కిషన్‌రావు, డాక్టర్ తాహిర్ మసూద్, రెడ్ క్రాస్ సిబ్బంది గుల్లపల్లి శివకుమార్, గంగాధర్, పవన్, రమేష్, శ్రీకాంత్ గ్రామస్తులు పాల్గొన్నారు.

కావ్యను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి



నవతెలంగాణ-ఆత్మకూరు

వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆత్మకూరు పిఎసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్‌గౌడ్ అన్నారు. మండలంలోని తిరుమలగిరిలో ఏరుకొండ రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ మేనిఫెస్టోలో తెలిపిన ఐదు న్యాయాలను వివరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో రాహుల్‌గాంధీ ప్రధానమంత్రిగా చూడాలంటే కాంగ్రెస్ అభ్యర్థిని అధికమెజార్టీతో గెలిపించుకోవాలని ఉపాధి కూలీలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బూర రాజేందర్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు మోరే నరేష్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-శాయంపేట

గ్రామాలలో ఏర్పాటు చేస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని రైతులు వంగాల రాంరెడ్డి, రాజిరెడ్డి అన్నారు. మండలంలోని కొప్పుల గ్రామంలో శుక్రవారం ఒడిసిఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యాన్ని తాలు లేకుండా తూర్పారపట్టి, 17శాతంలోపు తేమ ఉండేలా కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుండా ప్రవీణ్, రవీందర్, మామిడి రవి, అలువాల భాస్కర్, రవీందర్, సమ్మయ్యలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే అభివృద్ధి సాధ్యం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే అభివృద్ధి సాధ్యమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు అన్నారు. హనుమకొండలోని ఓఫంక్షన్ హాల్ లో జరిగిన వరంగల్ పార్ల మెంట్ ఎన్నికల సన్నాహక సమా వేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా ఎమ్మెల్యేలు కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం నూతనంగా కాంగ్రెస్‌లో చేరిన టిడిపి సీనియర్ నాయకుడు మడిపల్లి గ్రామమాజీ సర్పంచ్ బుర్ర సదానందం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై తమ వంతు భాగస్వామ్యం కావాలనే ఉద్దేశంతో 50 మంది అనుచరులతో తమ గురువు కడియం శ్రీహరి ఆధ్వర్యంలో కాంగ్రెస్ కండువా కప్పుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెరుగు అయిలమల్లు రవీందర్ చిలుకూరి, అ క్బర్ బాషా, రాజ్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ గ్రామానికి ఎన్‌ఎస్‌యూఐ : చిలువేరు అభి గౌడ్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



లోక్‌సభ ఎన్నికల సందర్భంగా గ్రామ గ్రామానికి, గడప గడపకు ఎన్ఎస్‌యూఐ అనే నినాదంతో ప్రచారం చేస్తున్నట్లు ఎన్‌ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు చిలువేరు అభి గౌడ్ తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్ ఆదేశాల మేరకు శుక్రవారం జరిగిన కార్యకర్తల సమావేశంలో వివిధ గ్రామ, మండలాధ్యక్షులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బల్మూరి వెంకట్‌తో పాటు అభ్యర్థులు సామల కిరణ్ కుమార్ రెడ్డి, తీన్మార్ మల్లన్న తదితరులు పాల్గొని మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఉన్న యువకులు సమాజంలో జరిగే ప్రతి సమస్యపై అవగాహన తెచ్చుకొని సమాజానికి మంచి చేసే వ్యక్తులను ఎంచుకోవాలని కోరారు. రాబోయే పార్లమెంటు, గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎన్‌ఎస్‌యూఐ నాయకులదే కీలకపాత్ర అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌యూఐ రాష్ట్ర నాయకులు, భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేష్, మంగ ప్రవీణ్, కందుకూరి అంబెద్కర్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను పర్యవేక్షించిన కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ విధానాన్ని జనగామ జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని, ఓటింగ్ తీరును కలెక్టర్ శుక్రవారం స్వయంగా పరిశీలించారు. 98-జనగామ నియోజకవర్గంలో 1441 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఉన్నాయన్నారు.714 ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఇతర నియోజకవర్గ సంబంధించిన ఓటర్లు ఉన్నారన్నారు. మొత్తంగా జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకుగాను దరఖాస్తు చేసుకున్నవారు 3373 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. భారత ఎన్నికల సంఘం విజ్ఞప్తి మేరకు ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలనే ఉద్దేశంతో పోస్టల్ బ్యాలెట్ విధానాన్ని అందుబాటులోకి తెచ్చినందున తప్పనిసరిగా వినియోగించుకోవాలని ఓటర్లకు కలెక్టర్ కోరారు. కలెక్టర్ వెంట జనగామ రిటర్నింగ్ అధికారి ఆర్డీవో కొమరయ్య, ఏవో ప్రకాష్ రావు, తహసీల్దార్ అహ్మద్ ఖాన్, పోలింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అగ్నికి ఆహుతైన మొక్కజొన్న పంట



నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

మండలంలోని తిరుమలగిరి గ్రామంలో బక్క సోమయ్య అనే రైతుకు చెందిన మొక్కజొన్న పంట చేను అగ్నికి ఆహుతైన సంఘటన చోటు చేసుకుంది. గురువారం మధ్యాహ్నం ప్రమాదవశాత్తు రెండు ఎకరాల చేతికి వచ్చిన మొక్కజొన్న పంట అగ్నికి ఆహుతి అయిందని వారు తెలిపారు. రైతు బక్క సోమయ్య మాట్లాడుతూ ఇది ప్రమాదవశాత్తు జరిగిన సంఘటనకాదని, కొందరు వ్యక్తులు కావాలనే పంటకు నిప్పు పెట్టారని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.



గీత కార్మికుడికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఇటీవల తాడిచెట్టుపై నుంచి పడి గాయాలైన గీత కార్మికుడికి కాంగ్రెస్ నాయకులు శుక్రవారం 50 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు పెద్దాపహాడ్ గ్రామానికి చెందిన నామాల రవి గౌడ్ కుటుంబానికి 50 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఎన్‌ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు చిలువేరు అభి గౌడ్, జనగామ మండల కాంగ్రెస్ అధ్యక్షులు నర్సిరెడ్డి, పెద్దపహాడ్ గ్రామాధ్యక్షులు జడల మల్లేశం, గ్రామ సర్పంచ్ గుండ శ్రీధర్ రెడ్డి, ఎన్‌ఎస్‌యూఐ గ్రామాధ్యక్షులు వేణు తదితరులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధితుని కుటుంబానికి ఆర్థిక సహాయంతో పాటు మనోధైర్యాన్ని కూడా అందిస్తూ ఎల్లప్పుడూ చామల కిరణ్ కుమార్ రెడ్డి అండగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, పెద్దపాహడ్ గౌడ కులస్తులు నామాల పెద్ద రాములు గౌడ్, నామాల శ్రీనివాస్ గౌడ్, నామాల భిక్షపతి, ఇదుల ఉప్పలయ్య, ఇథుల స్వామి, ఇదుల బాపు, నామాల పెద్ద బాబు, నామాల అశోక్, సుధాకర్ గౌడ్, నామాల హరి గౌడ్, నామాల రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

భవన కార్మికుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-బచ్చన్నపేట



మండల కేంద్రంలోని భవన నిర్మాణ కార్మికుడు రాగిచెట్టి కిషన్ భార్య రాగిచెట్టి భాగ్యమ్మ అనారోగ్యంతో గత వారం మృతి చెందగా భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వారి కుటుంబాన్ని పరామర్శించి 11,500 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. భవన నిర్మాణ కార్మికులకు ఏలాంటి ఆపద వచ్చిన సంఘం అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అల్వాల ఎల్లయ్య, గంధమల్ల కిష్టయ్య, అల్వాల రాజు, కొల్లూరు రవి, ఉప్పరి నరసయ్య, అల్వాల ఉప్పలయ్య, కిష్టయ్య, మధు రెడ్డి, కుకుడాల పుల్లయ్య కుక్కుడాల పాండురంగం, రాగిరి మురళి, టేకులపల్లి సంపత్, గంధమల్ల నరేష్, ఇరుగు మహేందర్, గుడ్ల మనోహర్ పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని నెల్లుట్ల గ్రామంలో ఎనగందుల మల్లమ్మ (ఏనగందుల భాస్కర్ చిన్న నానమ్మ) శుక్రవారం మృతి చెందారు. కాంగ్రెస్ నాయకులు పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు రమేష్, నాగరాజు, రాజు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ గడప గడప ప్రచారం

నవతెలంగాణ-లింగాలగణపురం

మండలం నేలపోల గ్రామంలో శుక్రవారం భాగంగా బీజేపీ గడప గడప ప్రచారం నిర్వహించారు. వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి ఆరూరి రమేష్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రతి ఒక్కరిని కోరారు. ఈ కార్యక్రమంలో చౌదరపల్లి సతీష్, సోమిడి వెంకటరెడ్డి, చాడబుడ్డ రమేష్ రెడ్డి, ఆంజనేయులు, జనగాం బాలకృష్ణ, విజయ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సప్లమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించిన కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఈవీఎంలకు సప్లమెంటరీ రాండమైజేషన్ ప్రక్రియను వివిధ పార్టీ ప్రతినిధుల సమక్షంలో శుక్రవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ 14భువనగిరి పార్లమెంటు నియోజకవర్గంలో 39 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని, అదేవిధంగా వరంగల్ 15 ఎస్సీ నియోజకవర్గంలో 42 మందిఅభ్యర్థులు పోటీలో ఉన్నందున బ్యాలెట్ యూనిట్లను అదనంగా ఏర్పాటు చేయవలసి వచ్చిందని వివరించారు. భారత ఎన్నికల కమిషన్ నుండి వచ్చిన ఈవీఎంలను సప్లమెంటరీ రాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించి కేటాయింపులను చేపడుతున్నామన్నారు. జనగాం నియోజకవర్గంలోని 278 పోలింగ్ కేంద్రాలకు 125 శాతం చొప్పున బ్యాలెట్ యూనిట్లు 695, ఘన్పూర్‌స్టేషన్ నియోజకవర్గానికి 295పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ యూనిట్లు 125 శాతం చొప్పున 738, పాలకుర్తి నియోజకవర్గంలో 296 పోలింగ్ కేంద్రాలకు 125 శాతం చొప్పున 740 బ్యాలెట్ యూనిట్లు కేటాయించడం జరిగిందన్నారు. మొత్తంగా 869 పోలింగ్ కేంద్రాలకు 2173బ్యాలెట్ యూనిట్లు కేటాయించామన్నారు.అంతేకాకుండా 181 బ్యాలెట్ యూనిట్లు రిజర్వ్‌లో కూడా ఉంచామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, పార్టీ ప్రతినిధులు కాంగ్రెస్ ప్రతినిధి బి.భాస్కర్, బీఆర్ఎస్ రావెల రవి, బిజెపి ఏ. విజయభాస్కర్, బీఎస్పీ ఎం. చంద్రశేఖర్, టిడిపి టి.అజయ్ కుమార్, కలెక్టర్ కార్యాలయ ఏవో రవీందర్, ఎన్నికల సెక్షన్ తహసీల్దార్ శ్రీనివాస రావు, ఎన్నికల సెక్షన్ సిబ్బంది బాలు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన హోం ఓటింగ్

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

లోక్‌సభ పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ వయో వృద్ధులు, వికలాంగులకు ఇంటి వద్ద నుంచే ఓటు హక్కు వినియోగించుకునేలా ఏర్పాట్లు చేశారు. ఈ మేరకు శుక్రవారం రెవెన్యూ డివిజనల్ అధికారి, అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి డీఎస్ వెంకన్న ఆదేశాల మేరకు నియోజకవర్గ కేంద్రం పరిధిలో హోం ఓటింగ్ దరఖాస్తు చేసుకున్న వారితో ఓటు నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ నెలవరకు ప్రత్యేక ఓటింగ్ కార్యక్రమం ఉంటుంద ని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.



మతోన్మాద బీజేపీని ఓడించండి

- కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను గెలిపించాలి
- సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

సీపీఎం బలపరచిన వరంగల్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను గెలిపించాలని, ప్రజా వ్యతిరేక మతోన్మాద బీజెపిని ఓడించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. నియోజక వర్గ కేంద్రంలో శుక్రవారం ఆపార్టీ మండల కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి హాజరై మాట్లాడారు. దేశంలో పదేండ్ల అధికారంలో ఉన్న బీజేపీ దేశాన్ని సర్వనాశనం చేసిందని, పభుత్వరంగ సంస్థలన్నిటిని ప్రైవేట్ పరంచేసి, ప్రజాసంపదను కొల్లగొట్టారని, అన్నారు. రాజ్యాంగ హక్కులను పూర్తిగా కాలరాసిందని అన్నారు. దళితులు, మైనార్టీల, మహిళలపైన దాడులు పెరిగిపోయాయని, మనువాద సిద్ధాంతంతో పరిపాలన కొనసాగించిందని అన్నారు. దేశంలో అతిపెద్ద కుంభకోణం,ఎలక్ట్రోల్ బ్రాండ్ల రూపంలో అవినీతి చేసిందని, బడా వ్యాపారులను దేశం దాటించిందని అన్నారు. ఈ పార్లమెంటు ఎన్నికల్లో బిజెపిని చిత్తు చిత్తుగా ఓడించాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. రాష్ట్రంలో పది సంవత్సరాలు అధికారంలో కొనసాగిన కేసీఆర్ హామీలు అమలు చేయకుండా పాలన కొనసాగించి ఇప్పుడు ఓట్లు అడిగే నైతికత కోల్పోయారని, కేసీఆర్‌ను ఎవరు నమ్మే పరిస్థితి లేదన్నారు.దేశంలో రాజ్యాంగాన్ని పరిరక్షణకై, ప్రజలకు మెరుగైన పాలన అందించాలని ఇండియా కూటమి ఏర్పడిందని, ఇండియా కూటమికి సీపీఎం సంపూర్ణ మద్దతు ప్రకటించిందని వరంగల్ పార్లమెంటు స్థానానికి ఇండియా కూటమి భాగస్వామ్య పక్షమైన కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యని అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోరారు. పార్టీ శాఖలు ఉన్న గ్రామాలలో విస్తృతంగా కావ్య గెలుపు కోసం ప్రచారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బెలిదే వెంకన్న, కాంగ్రెస్ మండలాధ్యక్షులు శిరీష్ రెడ్డి, సీనియర్ నాయకులు పోగుల సారంగపాణి,సీపీఎం మండల కార్యదర్శి మునిగెల రమేష్, జిల్లా కమిటీ సభ్యులు కొడెపాక యాకయ్య, మండల కమిటీ సభ్యులు గట్ల మల్లారెడ్డి, చిలుముల్ల భాస్కర్, దైద రాములమ్మ, సిద్దుల సుదర్శన్, మహేందర్, పోలాసు పరమేష్ ఇలిషన్ నర్సింహులు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.





ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించండి : సీఐటీయూ మండల ఇంచార్జీ సాదం రమేష్

కార్మిక వ్యతిరేక, మతోన్మాద బీజేపీని ఓడించి, ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని సీఐటీయూ మండల ఇంచార్జీ సాదం రమేష్ అన్నారు. శుక్రవారం చిల్పూర్ మండలంలోని లింగంపల్లి గ్రామ హమాలీ యూనియన్ కమిటి ఆధ్వర్యంలో లింగంపల్లి సమ్మక్క సారలమ్మ ఆలయ ఆవరణలో సీఐటీయూ మండలాధ్యక్షులు అపరాదపు రాజు అధ్యక్షతన సమావేశంనిర్వహించారు.ఈసందర్భంగా యూనియన్ మండల ఇంచార్జి సాదం రమేష్ మాట్లాడుతూ బీజెపి గత పది సంవత్సరాల కాలంలో దేశ ప్రజానికాన్ని, కార్మిక వర్గాన్ని మోసం చేసిందని అన్నారు. ఈ ఎన్నికల వేళ విక్సిత్ భారత్, సుస్థిర అభివృద్ధి రామరాజ్య స్థాపన వంటి నినాదాలతో మూడోసారి అధికారాన్ని చేజిక్కించుకునేందుకు జిమ్మిక్కులు చేస్తున్నదని అన్నారు. నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల, నిరుద్యోగం వంటి కీలక సమస్యల కార్మికలోకాన్ని చుట్టుముట్టాయన్నారు. పెట్టుబడుదారుల ప్రయోజనాలకై 29 కార్మికచట్టాలను సవరించి 4 లేబర్ కోడ్‌లను తెచ్చిందన్నారు. బీజేపీ పాలనలో లక్షా 3వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు. బడా పారిశ్రామిక వేత్తలకు అప్పనంగా దేశ సంపద దోచిపెడుతున్న ప్రజా వ్యతిరేక బీజేపీని ఓడించాలని, ఇండియా కుటమీ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీల అమలు కాంగ్రెస్‌తోనే సాధ్యం

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ఆరు గ్యారెంటీల అమలు సాధ్యమవుతుందని యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు బస్వగాని అనిల్ గౌడ్ అన్నారు. శుక్రవారం నియోజక వర్గ కేంద్రంలో వరంగల్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు ఉద్యోగం, రైతులకు రెండు లక్షల రుణమాఫీ అన్ని వర్గాల వారికి ఆర్థిక సమానత్వం, ప్రతి ఏటా పేద మహిళకు లక్ష రూపాయల ఆర్థికసాయం, నారీ న్యాయం పేరుతో చెల్లించడమే కాకుండా, శ్రామికులకు న్యాయం చేసేందుకు జాతీయ ఉపాధి హామీ కూలీలతో సహా, దేశవ్యాప్తంగా కార్మికులందరికీ కనీస వేతనం అందుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఐలపాక శ్రీనివాస్, మారపాక వసంత్, గుర్రం స్వరాజ్, అరుణ్, ప్రసాద్, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

కడియం కావ్య గెలుపే లక్ష్యం : పోశాల క్రిష్ణ

కాంగ్రెస్ వరంగల్ పార్లమెంటు అభ్యర్థి కడియం కావ్య గెలుపు లక్ష్యంగా సాగుతున్నట్లు అభ్యుదయ సంఘం నియోజక వర్గ కన్వీనర్ పోశాల క్రిష్ణ అన్నారు. శుక్రవారం కడియం కావ్యను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. వరంగల్‌పార్లమెంటు నియోజకవర్గ పరిధి, అన్ని సెగ్మెంట్లలో కాంగ్రెస్ తరపున గెలుపు లక్ష్యంగా,ప్రజల్లో గట్టి నమ్మకం ఉందని అన్నారు. ఉమ్మడి జిల్లా పరిధిలో ప్రజా నాయకురాలిగా, ప్రజలకు అందుబాటులో ఉండి కడియం ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేశారని, పేద విద్యార్థులకు సహకారం అందించారని అన్నారు. కడియం కావ్యభారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.





కావ్య గెలుపు కోసం ఇంటింటా ప్రచారం

కొడకండ్ల : మండల కేంద్రంతో పాటు మండలంలోని ఏడు నూతల నర్సింగాపురం గ్రామాల్లో పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం మండలాధ్యక్షుడు సురేష్ నాయక్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజలను ఓటు అడిగారు. ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల కాలంలోనే ఐదు సంక్షేమ పథకాలను అమలు చేయడం జరిగిందని మరికొన్ని సంక్షేమ పథకాల అమలు చేయడం కొరకు ఎలక్షన్ కోడ్ ఏర్పడిందని ఎలక్షన్ అనంతరం ప్రభుత్వం ప్రజలకు చేసిన వాగ్దానాలను కాంగ్రెస్ తూచా తప్పకుండా అమలు పరచడం జరుగుతుందని ప్రజలకు వివరిస్తూ పార్లమెంట్ అభ్యర్థికి కడియం ఓటు వేసి అత్యధిక మెజార్టీ ఇవ్వాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పార్టీలు మార్చే అవకాశవాదులను ఓడించండి

- నిజాయితీకి మారుపేరు ఎండి జహంగీర్‌ను గెలిపించండి
- సీపీఎం జనగామ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి

నవతెలంగాణ-జనగామ



రాజకీయాల్లో చొక్కాలు మార్చినంత తేలికగా పూటకో పార్టీ మార్చే అవకాశవాద శక్తులను ఓడించి నీతికి నిజాయితీకి మారుపేరుగా నిలుస్తున్న సీపీఎం పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపించాలని సీపీఎం జనగామ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి ప్రజలను కోరారు. పట్టణంలోని ఒకటో వార్డులో గల పాలకేంద్రం వెనకాల బెల్లహేంపురం శివారు ప్రాంతాలలో సీపీఎం అభ్యర్థి గెలుపు కోసం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సంచార జాతుల ప్రజలు, కూలీలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు.సీపీఎంకి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ కమ్యూనిస్టులు కష్టజీవుల ఇంటి ఆడబిడ్డ లాంటివారని, వారిని కంటికీ రెప్పలా కాపాడుకోవాలన్నారు. చొక్కాలు మార్చినంత తేలికగా పార్టీలు మారుస్తూ కులమతాలను రెచ్చగొట్టి ఓట్లు దండుకోవాలని చూస్తున్న వారికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. కష్టజీవుల పక్షాన నిత్యం కమ్యూనిస్టుల పోరాడుతున్నారని అన్నారు. బీజేపీ ఏటా 2కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వకుండా నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. స్విస్ బ్యాంకుల్లోని డబ్బు తెచ్చి భారతీయ పౌరుడికి 15 లక్షల రూపాయలు చొప్పున ఎకౌంట్లో 100 రోజుల్లో జమ చేస్తామని చెప్పి పదేళ్ల గడిచినా 10 పైసలు కూడా ఇవ్వలేదన్నారు. బిజెపి మత కొట్లాటలు పెట్టడం తప్ప దేశ ప్రజలకు ఉపయోగపడే ఇసుమంత పని కూడా చేయలేదన్నారు. సీపీఎం అనునిత్యం పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందని, పార్లమెంట్ అభ్యర్థి జహంగీర్ 35 ఏళ్లుగా నిస్వార్థంగా నిజాయితీగా పేదల తరపున ఉద్యోగాన్ని సైతం వదిలి కృషి చేస్తున్నాడని, ప్రజలు నీతికి నిజాయితీకి పట్టం కట్టాలని ఎండి జహంగీర్‌కు ఓటు వేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కమిటీ సభ్యులు వెంకట మల్లయ్య, నాయకులు గంపల సురేష్,ఎర్ర రజిత,ముసిపట్ల జయ, ఏనుగుల కమల, మోడీ రాములు, రాణి, లక్ష్మి, బాబురావు తదితరులు పాల్గొన్నారు.



పేదల పెన్నిధి... పోరాటాల వారధి....

సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించండి

- సీపీఎం రాష్ట్ర సీనియర్ నాయకులు గొబ్బెట రఘుపాల్

నవతెలంగాణ-బచ్చన్నపేట

నిరంతరం ప్రజల తరపున నిలబడుతూ హక్కుల కోసం సాధన కోసం పోరాడే పేదల పెన్నిధి పోరాటాల వారధి సీపీఎం భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థి యండి.జహంగీర్‌ను గెలిపించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర సీనియర్ నాయకులు గొబ్బెట రఘుపాల్ పిలుపు నిచ్చారు. శుక్రవారం మండలంలోని వివిధ గ్రామాలలో సీపీఎం అభ్యర్థి గెలుపు కోసం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రఘుపాల్ మాట్లాడుతూ మహత్తర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసత్వాన్ని పుణికి పుచ్చుకున్న సీపీఐ (ఎం) దేశ రాజకీయాల్లో విశిష్ట స్థానాన్ని సంపాదించుకున్నదని, పేదలు, కష్టజీవుల తరపున నీతితో, నిజాయితీతో పోరాడుతున్న సీపీఐ(ఎం) అభ్యర్థి యండి జహంగీర్ గెలుపు నీతి, నిజాయితీల గెలుపు నిస్వార్థత, నిబద్ధతతో గెలుపు కమ్యూనిస్టుల గెలుపు ప్రజా పోరాటాల గెలుపు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం) పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎంపీ.రమణ, బుర్రి ప్రసాద్, మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, మండల కమిటీ సభ్యులు రామగళ్ల అశోక్, నాయకులు పర్వతం నర్సింహులు, శోభ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

సుధీర్ కుమార్ గెలుపుతో కడియంకు బుద్ధి చెప్పాలి

- ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రాజయ్య

నవతెలంగాణ-జఫర్‌గడ్



వరంగల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ యం.సుధీర్ కుమార్ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కసితో పనిచేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, సుధీర్ గెలుపుతో కడియంకు బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యే పల్లె రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రాజయ్య పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ కార్యకర్తల సన్నాహక సమావేశం మండల పార్టీ అధ్యక్షుడు వల్లపాటి జయపాల్ రెడ్డి అధ్యతన సమావేశం జరిగింది. ముఖ్య అతిథులుగా జనగామ ఎమ్మెల్యే, నియోజకవర్గ కో-ఆర్డినేటర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య హాజరై కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి వరంగల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి సుధీర్ కుమార్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మండల ప్రజలను కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క ఫ్రీ బస్సు తప్ప చేసింది ఏమీ లేదని, తర్వాత ఇప్పటివరకు రుణమాఫీ, కళ్యాణ్ లక్ష్మీ, రైతు బంధు లేకుండా పోయిందన్నారు. కరెంటు, నీళ్ల లేక పొలాలు ఎండిపోయి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే దేవుళ్ళ మీద ఓట్లు వేసి అబద్దాలు చెబుతున్నారు. కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, ఇప్పటికే మాజీ సీఎం కేసీఆర్ రోడ్ షోకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, రాష్ట్రంలో అడుగడుగునా ప్రజలు మార్పు కోరుకుంటున్నారని అన్నారు. ఒక ఉద్యమకారుడు సుధీర్ కుమార్‌ను గెలిపించుకుందామా..? ఒక దళితద్రోహి, నమ్మకద్రోహి, నమ్మించి గొంతుకోసి, గుంటనక్క కడియం శ్రీహరి కూతురు కడియం కావ్యకు ఓటేస్తామా..? అని ప్రజలందరు ఆలోచించుకోవలసిందిగా కోరుతున్నానని అన్నారు. పద్నాలుగున్నర సంవత్సరాలు మంత్రిగా ఉండి, స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల కష్టార్జితంతో గెలిచిన నువ్వు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి చేతి గుర్తు మీద గెలవాలని కడియం శ్రీహరికి సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ డైరెక్టర్ తాటికాయల వరుణ్, పెంతల రాజకుమార్, ఎంపీటీసీ నీలమ్మ సోమిరెడ్డి, మాజీ రైతుబంధు కోఆర్డినేటర్ కడారి శంకర్, మహిళ అధ్యక్షురాలు గోలి కవిత తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-జనగామ



జిల్లా కేంద్రంలోని రిటర్నింగ్ అధికారి ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రాన్ని శుక్రవారం సందర్శించి ఓటు హక్కు వినియోగాన్ని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఓటు హక్కు వినియోగించుకునేలా అప్రమత్తం చేసేందుకు ఎలక్షన్ కమిషన్ నుండి ఎస్ఎంఎస్ పంపిస్తారని తెలియజేశారు. పోస్టల్ బ్యాలెట్ విధానాన్ని తప్పనిసరిగా వినియోగించుకోవాలని ఓటర్లకు కలెక్టర్‌సూచించారు.కలెక్టర్ వెంట జనగామ స్టేషన్‌ఘన్పూర్ రిటర్నింగ్ అధికారులు ఆర్డీఓలు కొమరయ్య, డీఎస్ వెంకన్న, జనగామ ఆర్డీవో కార్యాలయం ఏవో ప్రకాష్ రావు, తహసీల్దార్ అహ్మద్ ఖాన్, పోలింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెరుగుతున్న ఉష్ణోగ్రతలు... మండుతున్న ఎండలు...

- జిల్లాలో 46.0 డిగ్రీలు నమోదు

నవతెలంగాణ-జనగామ

భానుడి ప్రతాపం రోజురోజుకు పెరుగుతుంది. జిల్లాల్లో ఎండల తీవ్రతతో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రోజు రోజుకు ఎండలు పెరుగుతూ వస్తున్నాయి. పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో అధికారులు ప్రజలను అప్రమత్తం చేస్తూ తగిన సూచనలుచేస్తున్నారు. జనగామ జిల్లాలో అత్యధికంగా 46.0 డి గ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా మండలాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు న మోదయ్యాయి. గత వారం రోజులుగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలకు జిల్లాలో ప్రజలు ఉక్కపోతతో అవస్థలు పడుతున్నారు. అధిక ఉష్ణోగ్రతలతో ఏసీలు, కూలర్లు, చెట్ల నీడ, చల్లని శీతలపానీయాలతో ఉపశమనం పొందుతున్నారు. ముఖ్యంగా వృద్ధులు ఎండదెబ్బకు గురవుతున్నారు. జనగామ పట్టణంలోని గొల్లగడ్డకు చెందిన మహమ్మద్ మోహినుద్దీన్ (55) బుధవారం కూలీ పనికి వెళ్లి ఇంటికి వచ్చి వడదెబ్బకు గురై మృతి చెందాడు. గత మూడు రోజుల క్రితం బచ్చన్నపేట మండలంలో ఒక వడదెబ్బకు గురై మృతి చెందారు.



ఉక్కపోత, ఎండదెబ్బతో అవస్థలు పడుతున్న ప్రజలు...

పెరుగుతున్న ఉష్ణోగ్రతలకు ఉక్కపోతతో జిల్లాలో ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఉదయం 9 గంటల వరకే ముఖ్యమైన పనులను ముగించుకొంటున్నారు. తప్పనిసరి అయితేతప్ప ప్రజలు మధ్యాహ్నం 11గంటలు దాటిన తర్వాత, 5గంటల వరకు రోడ్లమీద కనిపించడం లేదు. అత్యవసర పరిస్థితుల్లో బయటకు వచ్చే వారు గొడుగులు, తలపైటోపీలు, స్కార్ఫ్‌లు ధరించుకుని జాగ్రత్తలతోవస్తున్నారు.ఫ్యాన్లు, కూలర్లు,ఏసీలకొనుగోలు, కొబ్బరినీళ్ళు, నిమ్మరసం, శీతల పానీయాల విక్రయాలు పెరిగి పోయాయి. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా, ప్రధాన రహదారులు బోసిపోయాయి. జిల్లాలోని జఫర్‌గడ్‌లో 46.1, రఘునాథ్‌పల్లి లో 46.0, జనగామలో 46.0, పాలకుర్తిలో 45.5, స్టేషన్‌ఘన్‌పూర్‌లో 45.0, బచ్చన్నపేటలో 44.9, చిల్పూర్‌లో44.5, కొడకండ్లలో 44.2, దేవరుప్పులలో 44.3, లింగాలఘన్పూర్‌లో 43.0, నర్మేట్టలో 42.6, తరిగొప్పులలో 42.4 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.







జాగ్రత్తలు పాటించాలి : డాక్టర్ హరీష్ రాజ్

రోజు రోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో పెట్టుకొని పిల్లలు, వృద్ధులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి హరీష్ రాజ్ సూచించారు. తప్పనిసరి పరిస్థితుల్లో అయితే తప్ప బయటకు వెళ్లవద్దని సూచించారు. అనవసరపు ప్రయాణాలు మానుకొని వాయిదా వేసుకోవాలన్నారు. పిల్లలు, వృద్ధులు పెరుగుతున్న ఉష్ణోగ్రతలకు వడదెబ్బ తగిలే ప్రమాదం ఉందన్నారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-లింగాలగణపురం

మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రరవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటీస గుడి వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసమే కాంగ్రెస్ అహర్నిశలు కృషి చేస్తుందని, రాష్ట్రంలో దేశంలో కాంగ్రెస్ అధికారంలో ఉంటే నే బలహీన వర్గాలకు అభ్యున్నతికి దోహదపడుతుందన్నారు. వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య చేతి గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు శివకుమార్, మండల ఇన్చార్జి సదానందం, దిలీప్ రెడ్డి, జిల్లా నాయకులు పోరెడ్డి మల్లారెడ్డి, బిట్ల బాబు, నీల మోహన్, నరసింగ రమేష్. బండ రమేష్,అనిల్, విజయ, మనోహర్, మల్లేశం, శ్రీనివాస్, సంపత్, గణపతి, నాగరాజు, బిక్షపతి, కుమార్, నాగరాజు, రాజు, నాగేందర్ పాల్గొన్నారు.

వేసవిలో ఆయిల్ ఫామ్ తోటలను కాపాడుకోవాలి

- ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న



నవతెలంగాణ-మహబూబాబాద్

వేసవిలో ఆయిల్ ఫామ్ తోటలను కాపాడుకోవాలని, మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటలు సాగు చేయాలని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న కోరారు. శుక్రవారం జిల్లాలో పలు ఆయిల్ పామ్ తోటలను జినుగు మరియన్న సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయిల్ పామ్ రైతులకు వేసవి యాజమాన్యం, కలుపు యాజమాన్యం, గ్రీన్ మ్యాన్యుర్ (పచ్చి రొట్ట ఎరువులు), అంతర్ పంటల గురించి, ఎరువుల వాడకం గురించి రైతుకు పలు సాంకేతిక సలహాలు సూచనలు చేశారు. అలాగే నూతన రైతులు పంటమార్పిడి చేసి,మార్కెట్ డిమాండ్ ఉన్న ఆయిల్ పామ్, ఉద్యాన పంటలు, మల్బరీ తోటలు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫెడ్ అధికారి నాగరాజు, రైతులు ప్రతాపనేని పుల్లయ్య, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో కుష్టు వ్యాధి గుర్తింపు శిబిరం



నవతెలంగాణ-మరిపెడ

మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో శుక్రవారం లేప్రసీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మురళీధర్ ఆదేశానుసారం మరిపెడ వైద్యాధికారి డాక్టర్ రవి, సీహెచ్.వనాకర్ రెడ్డి, డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో కుష్టు వ్యాధి గుర్తింపు శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 31 అనుమానిత కేసులను పరీక్షలు నిర్వహించగా అందులో రెండు కేసులను గుర్తించినట్లు వైద్యాధికారి తెలిపారు. రెండు పీబీ, ఒకటి ఎంబీ మొత్తం మూడు కేసులకు బహుళ ఔషధ చికిత్స అందజేయడంతో పాటు కుష్టు పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఎస్ సుదర్శన్, ఎంపీహెచ్ఎస్ వెంకటేశ్వర్లు, హెచ్‌వీ శోభారాణి, ఎల్డీ సుధాకర్, జాముత ఆశాలు పాల్గొన్నారు.

పోలింగ్ బూత్‌ల్లో సౌకర్యాలు కల్పించాలి

- ఎన్నికల అబ్జర్వర్ రచిత్ రాజ్



నవతెలంగాణ-మరిపెడ

ఎన్నికల ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని, అన్ని పోలింగ్ బూత్‌ల వద్ద నియమ నిబంధనల ప్రకారం కనీస సౌకర్యాలు ఏర్పాట్లు చేయాలని ఎన్నికల అబ్జర్వర్ రచిత్ రాజ్ ఆదేశించారు. శుక్రవారం ఆయన మరిపెడ మండలంలోని బీచ్‌రాజ్‌పల్లి,అబ్బాయిపాలెం,మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆవరణలో ఉన్న ఐదు పోలింగ్ బూత్‌లను ఆయన పరిశీలించారు. బూత్‌ల వారీగా ఓటర్లవివరాలు, గత ఎన్నికల్లో పోలైన ఓటింగ్ శాతాన్ని అడిగి తెలుసుకున్నారు. ప్రతీ పోలింగ్ బూత్ వద్ద కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని, ఓటర్లకు అర్థమయ్యే విధంగా స్పష్టంగా బూత్ నెంబర్లు ఏర్పాటు చేయాలన్నారు. బూత్ పరిధిలోని ఓటర్ల క్రమసంఖ్యతో కూడిన జాబితాను రూం వద్ద అంటించాలన్నారు. బూత్‌ల వద్ద ఓటర్లకు కల్పించిన ప్రాథమిక వసతుల గురించి ఆరా తీశారు. వేసవి కాలం కావటంతో ఎవరికి ఇబ్బంది కలుగకుండా తాగునీటి వసతి కల్పించాలని, అన్ని కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు కట్టుదిట్టంగా ఉండేలా చూసుకోవాలన్నారు. ఆయన వెంట ఆర్డీవో నర్సింహారావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు, డీఎస్పీ సురేష్, తహసీల్దార్ సైదులు, సీఐ హతిరాం నాయక్, ఎస్ఐలు షేక్ తాహెర్‌బాబా, గండ్ర సంతోష్, ఆర్ఐ నంద, తదితరులున్నారు.

కాంగ్రెస్‌తోనే పేదలకు సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్



నవతెలంగాణ-మహబూబాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదలకు సంక్షేమ పథకాలు అందుతాయని ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ అన్నారు. శుక్రవారం తంబాలపల్లి గ్రామం నుండి బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ మాట్లాడారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీగా తప్పకుండా అమలు చేసి తీరుతామని అన్నారు, ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సుపాస్ మొదలు రైతులకు రుణమాఫీతోపాటు ఉద్యమకారులకు 250 గజాల స్థలాలు ఇచ్చేంత వరకు అన్ని హామీలు అమలు చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో బీసీసీ అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షులు మెట్ట గంటి రామ్‌రెడ్డి, చిరిక వేణురెడ్డి, సమాజాన్ రెడ్డి, కొప్పుల వెంకన్న, కంట్రాల రవి, సామా బిక్షం రెడ్డి, గందసిరి వెంకన్న, విలాసగరం వెంకన్న, నీలం రము, సప్పిడి సైదరెడ్డి, అంబటి సతీష్, కొమ్ము సాపయ్య, బాసభి ఉపేందర్, జక్కుల సత్యం, చవుగాని శ్రీను, బతనిక వేంకట్రాములు, అలువల చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు రూ. 500 చెల్లించాలి

- ఏఐకెఎమ్ఎస్ జిల్లా కోశాధికారి ఆలకుంట్ల సాయిలు



నవతెలంగాణ-నెల్లికుదురు

ఎన్ఆర్ఈజీ ఉపాధి కూలీలకు రోజుకు ప్రతి ఒక్కరికి 500 రూపాయలు తక్షణమే చెల్లించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కోశాధికారి ఆలకుంట్ల సాయిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఉపాధి కూలీల వద్దకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎప్పుడు లేని విధంగా ఎండలు కొడుతున్నాయని అయినపటికీ పేద ప్రజలు ఉపాధి పనులు నిర్వహిస్తున్నారని అన్నారు. రైతులకు పూర్తి స్థాయిలో గిట్టుబాటు ధరలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రైతులు కూడా కూలీలుగా మారే అవకాశాలు ఎక్కువ ఉన్నాయని అన్నారు. ఉపాధి కూలీలకు ప్రస్తుతం 200 రూపాయల కూలీ అందుతుందని, దీంతో నానా ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం స్పందించి ఒక్కొక్కరికి ప్రతి రోజుకు 500 రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కొన్ని గ్రామాల్లో ఉపాధి పనులు నిర్వహించి 20 రోజులు గడిచిన డబ్బులు రాక కూలీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఉపాధి కూలీలు నీడ, నీటి వసతులు లేక ఎండలో ఉంటూ అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారని, మౌలిక వసతులు కల్పించని పక్షంలో ఎంపీడీవో కార్యాలయం ముందు ఆందోళన చేపడతామని హెచ్చరించారు. పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేస్తున్న సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మోకాళ్ళ మురళీకృష్ణ కుండ గుర్తుకు ఓటు వేయాలని ఉపాధి కూలీలను కోరారు. ఈ కార్యక్రమంలో హనుమాన్‌కొత్త మల్లారెడ్డి, వెంకన్న, రాములు, శీను, పద్మ జ్యోతి, కోలా వీరయ్య పులి వెంకన్న, మంచాల రాములు పాల్గొన్నారు.

రాష్ట్రపతిని కలిసిన హుస్సేన్ నాయక్



నవతెలంగాణ-గూడూరు

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మును జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులుగా నియమితులైన జాటోత్ హుస్సేన్ నాయక్ శుక్రవారం ఢిల్లీలోని రాష్ట్రపతి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశంలోని గిరిజన వర్గాల అభివృద్ధి కోసం, అన్నివర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తుందని అన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి పెద్ద ఎత్తున ఎస్టీ కమిషన్ నిధులు కేటాయించేందుకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్రపతిని కలిసిన వారిలో ఎస్టీ కమిషన్ చైర్మన్, సభ్యులు తదితరులు ఉన్నారు.

ఎన్నికల ప్రచార సభను జయప్రదం చేయాలి



నవతెలంగాణ-గార్ల

రేపు ఉదయం 9 గంటలకు మానుకోట జిల్లా కేంద్రంలో శనిగపురం రోడ్డులోని బాలాజీ గార్డెన్‌లో కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌ను గెలిపించాలని జరగనున్న ఎన్నికల ప్రచార సభలో సిపిఎం నాయకులు, కార్యకర్తలు, సిపిఎం అనుబంధ ప్రజా సంఘాల జిల్లా, మండల నాయకులు, ప్రజలు, అభ్యుదయ వాదులు, మేధావులు, అధిక సంఖ్యలో పాల్గొని ఇండియా కూటమి అభ్యర్థి బలరాం నాయక్ ఎన్నికల ప్రచార సభను జయప్రదం చేయాలని శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సభలో సిపిఎం కేంద్ర కమిటి సభ్యులు జి.నాగయ్య, ఎస్.వీరయ్య, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మానుకోట ఎమ్మెల్యే భూక్య మురళీ నాయక్ తదితరులు పాల్గొంటారని ఈ సభను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు.

మద్యం సీసాలు స్వాధీనం కేసు నమోదు

నవతెలంగాణ-గార్ల

మండలంలోని కోట్యా నాయక్ తండ సమీపంలో శుక్రవారం పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో ఇదే గ్రామానికి చెందిన ధరంసోత్ కృష్ణ అనే వ్యక్తి తన బెల్ట్ షాప్‌లో అక్రమంగా మద్యం సీసాలు కలిగి ఉండగా స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు, మద్యం విలువ 1950 రూపాయలు ఉంటుందని ఎస్సై జీనత్ కుమార్ తెలిపారు.

హస్తంతోనే దేశంలో మార్పు సాధ్యం

- ఇండియా కూటమి అభ్యర్థి బలరాం నాయక్‌ను గెలిపించండి
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



నవతెలంగాణ-మహబూబాబాద్

హస్తం గుర్తుతోనే దేశంలోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని లౌకికవాద కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపు నిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని బాలాజీ గార్డెన్స్‌లో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మానుకోట పార్లమెంట్ ఇండియా కూటమి అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపుకై పార్లమెంటరీ నియోజకవర్గ సీపీఐ ప్రజా పిలుపు సభకు ముఖ్య అతిథులుగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. మతం పేరుతో దేశాన్ని విభజించి ప్రాంతీయతత్వం దేవుని పేరుతో ఓట్లు దండుకుని గెలవాలని చూస్తున్న బిజెపికి తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. మోడీ పాలనలో దేశానికి ఒరిగిందేమీ లేదని అన్ని రకాల వస్తువుల ధరలు పెరిగాయని అన్నారు రాజ్యాంగాన్ని మార్చాలని హిందూత్వ రాజ్యాంగ చేయాలని వ్యవహరిస్తున్న బిజెపితో భవిష్యత్తులో ప్రమాదకరమని అన్నారు. సిపిఐ మద్దతుంటే పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపు మాదే అని అన్నారు. సిపిఐ తోడుంటే తెలంగాణలో మెజార్టీ సీట్లు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. సిపిఐ అంటే ఒక క్రమశిక్షణకు మారుపేరు అన్నారు. శాసనసభ ఎన్నికల్లో సిపిఐ మద్దతుతో తెలంగాణలో అధికారం చేపట్టామన్నారు. అదే స్ఫూర్తితో సిపిఐ శ్రేణులు బలరాం నాయకులు గెలిపించాలని కోరారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ మతోన్మాద బిజెపి మోడీని గద్దె దించడానికి సిపిఐ శ్రేణులు ఎన్నికల్లో పనిచేస్తాయని, దేశంలో మోడీ పని అయిపోయిందన్నారు. రెండు విడతల్లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు ఇండియా కూటమి గెలవబోతుందని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే ఐదేళ్లలో సిపిఐ బలమైన శక్తిగా ఎదిగి మెజార్టీ పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తామని, బలరాం నాయక్ గెలుపు తథ్యమని అన్నారు. ఈ సభకు సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి అధ్యక్షత వహించారు. ఈ సభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు, మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు జెన్నరెడ్డి భరత్ చంద్‌రెడ్డి, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జిల్లా పార్లమెంట్ ఇంచార్జ్ తక్కలపల్లి శ్రీనివాస్ రావు, సీపీఐ జిల్లా కార్యదర్శి విజయ్ సారథి, జిల్లా సహాయ కార్యదర్శి అజయ్ సారథి, జిల్లా అర్బన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఘనపురపు అంజయ్య, డోర్నకల్ నియోజకవర్గం పార్లమెంట్ ఎన్నికల కోఆర్డినేటర్ జూలకంటీ సీతారాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్ మాయ మాటలకు మోసపోవద్దు

- ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్



నవతెలంగాణ-మరిపెడ

బీజేపీ, బీఆర్ఎస్ మాయమాటలకు మోసపోవద్దని ఆ రెండు పార్టీలు తోడు దొంగలేనని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచందర్ నాయక్ అన్నారు. శుక్రవారం మరిపెడ మండలంలోని కాంగ్రెస్ ఎన్నికల ప్రచార సభలు నిర్వహించారు.రాంపురం, చిల్లంచర్ల, బుర్కీతండా, స్టేజితండా, వెంకాట్యనాయక్‌తండ, ఆనేపురం, ఎలమంచిలితండా, నిలుకుర్తి, పరకజాలతండా, బాబోజీగూడెం, ఎంకంపాడు, పాముబండ తండ, గిరిపురం, తాళ్లవుకల్, తానంచర్ల, అజ్మీరతండా, కోట్యతండా, డిఎస్ఆర్ జెండాలు తండా, బురహాన్‌పురం, గుండెపూడి, గ్రామాలలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే రామచంద్రనాయక్ ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ దేశాన్ని అప్పుల పాలు చేస్తూ కార్పొరేట్ శక్తులకు తాకట్టు పెడుతున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం కుప్పకూలే రోజులు దగ్గర పడ్డాయని విమర్శించారు. అట్లాగే ఆ ప్రభుత్వానికి అండగా ఉంటూ బీజేపీ తెలంగాణ ప్రజలపై మీద భారాలు మోపుతున్నా బీఆర్ఎస్ ఎన్నడూ ప్రశ్నించలేదని, వారితో చీకటి ఒప్పందం చేసుకొని అంతర్గత రహస్యాలతో కుమ్మక్కయ్యారని ఎమ్మెల్యే ఆరోపించారు. కేసీఆర్ నియంత పాలనకు ప్రజలు చర్మ గీతం పాడారని, కేంద్రంలో ఇండియా కూటమి తరుపున మహబూబాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. డోర్నకల్ నియోజక వర్గంలో 30 సంవత్సరాల పాటు రెడ్యానాయక్ నియంతలా పరిపాలించాడని, ఇసుక, బెల్లం, బియ్యం వ్యాపారాలతో దోపిడీ చేశారని విమర్శించారు. అలాంటి వారు పార్లమెంటు ఎన్నికల్లో మళ్లీ కాంగ్రెస్‌లోకి రావడానికి చివర ప్రయత్నాలు చేస్తున్నారని ఎద్దేవ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి, మండలాధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, జిల్లా నాయకులు నూకల శ్రీ రంగారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ రవి నాయక్, గుగులోత్ శంకర్ నాయక్, గ్రామాల పార్టీ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీతోనే దేశం అభివృద్ధి

- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల యాదవ రెడ్డి, వైస్ ఎంపీపీ జల్ల వెంకటేష్



నవతెలంగాణలి-నెల్లికుదురు

దేశంలో రాహుల్ గాంధీ ప్రధాని కాబోతున్నాడని,ఆయనతోనే దేశం సమగ్ర అభివృద్ధి చెందుతుందని జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎద యాదవరెడ్డి, మాజీ బ్లాక్ అధ్యక్షుడు నాయిని సత్యపాల్‌రెడ్డి, మాజీ జెడ్పిటిసి హెచ్.వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ జిల్లా వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షుడు గుగులోతు బాలాజీ నాయక్, మండలాధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ అన్నారు. మండలంలోని బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామంలో ఈజీఎస్ కూలీల వద్దకు వెళ్లి కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌ను గెలిపించాలని శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారం రాబోతుందని, రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతున్నాడని అన్నారు. అందుకోసం కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాహుల్ గాంధీ ప్రధాని కాగానే ఎన్ఆర్ఈజీఎస్ ఉపాధి హామీ కూలీలకు రోజువారీగా 400 రూపాయలు చెల్లిస్తారని అన్నారు. ఈ ఎన్నికలు అయిపోగానే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తారని, మహిళలకు నెలకు 2500 చెల్లించే ఏర్పాట్లు చేశారని అన్నారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రజలకు చేసింది ఏమి లేదని, మాయమాటలతో కాలయాపన చేశారు తప్ప ప్రజల అభివృద్ధి పట్టించుకున్న పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వంద రోజులు కాగానే ఏమైందని ప్రశ్నిస్తున్న బిజెపి, బీఆర్ఎస్ అధికారం పోతుందనే ఆలోచనతో పిచ్చిపిచ్చి మాటలు మాట్లాడుతున్నారని, అలాంటి పార్టీల నేతలకు ఓటర్లు గుణపాఠం చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెరుమాళ్ళ మల్లేశం, పిట్టల మురళి, చిన్నబోయిన శ్రీనివాస్, పెరుమాళ్ళ శంకర్, పెరుమాండ్ల శ్రీధర్, కోళ్ల బిక్షం, జేల్లా యాకయ్య, పట్నంశెట్టి నాగరాజు, గొర్రె అశోక్, పిడుగు రాము, ఎండి ఇస్మాయిల్, యాకోబు పాష, ఆశోద, బీముడు, సోమయ్య పిడుగు వెంకటసోమలు, పిడుగు వెంకటయ్య, జిల్లా, మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి : జిలకర యాలాద్రి

పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ వరంగల్ పార్లమెంటు అభ్యర్థి కావ్య, మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌లను భారీ మెజార్టీతో గెలిపించి ప్రాంత అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ జిలకర యాదద్రి కోరారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద శుక్రవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంఇచ్చిన కాంగ్రెస్ అధినేత సోనియా గాంధీ రుణం తీర్చుకోవాలంటే కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకునే బాధ్యత తీసుకోవాలని అన్నారు. బలరాం నాయక్ మంత్రి అయిన తర్వాత బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ సమస్య పరిష్కారమవుతుందన్నారు. ఈకార్యక్రమంలో నెల్లికుదురు కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండలాధ్యక్షులు జల్ల యాకయ్య, మండల మాజీ జనరల్ సెక్రెటరీ దండంపల్లి సైదులు, మంద రవి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు మౌళిక వసతులు కల్పించాలి

- సీపీఐ ఎంఎల్ ఎన్‌డీ తొర్రూరు డివిజన్ కార్యదర్శి లింగన్న



నవతెలంగాణ-దంతాలపల్లి

మండలంలోని బీరిశెట్టిగూడెం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ఊడుగుల లింగన్న శుక్రవారం పరిశీలించారు. అనంతరం కూలీలతో మాట్లాడుతూ పని ప్రదేశంలో వారికి ఎదురయ్యే సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లింగన్న మాట్లాడుతూ కేంద్రలో బీజేపీ ప్రభుత్వం క్రమక్రమంగా ఉపాధి హామీ నిధులను తగ్గిస్తూ పథకాన్ని రద్దు చేసే కుట్ర చేస్తుందన్నారు. కూలీలకు కనీస వేతనం కింద 500 రూపాయలు అదేవిధంగా పని ప్రదేశంలో తాగునీరు,మెడికల్ కిట్, నీడ వసతి ఏర్పాటు చేయాలని సూచించారు.గతంలో మాదిరిగా కూలీలకు పనిముట్లు పంపిణీ చేయాలని, ప్రతి గ్రూపుకు ఒక మేట్‌ని ఏర్పాటు చేయాలని, జాబ్ కార్డు లేని ప్రతిఒక్కరికీ తక్షణమే కార్డులు మంజూరు చేయాలని, కనీస ఉపాధి హామీ రోజులను 100 నుండి 200 రోజులకి పెంచాలని డిమాండ్ చేశారు. వేసవిలో ఎండలను దృష్టిలో పెట్టుకొని కొలతలతో సంబంధం లేకుండా కనీసం 500 రూపాయలు చెల్లించాలని, ప్రమాదవశాత్తు కూలీలకు ప్రమాదం సంభవిస్తే వారికి ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించాలి, పని ప్రదేశంలో మరణిస్తే మరణించిన వ్యక్తి కుటుంబానికి ప్రభుత్వం 50 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, వారం వారం క్రమం తప్పకుండా మాస్టర్ స్లిప్‌లు అందించాలని, రెండు వారాలకు ఒక్కసారి డబ్బులు పడేవిదంగా చూడాలన్నారు. వీటితో పాటుగా ఫీల్డ్ అసిస్టెంట్ నుండి మొదలుకొని ఏపిఓ వరకు అందరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ దంతాలపల్లి సబ్ డివిజన్ కార్యదర్శి చిర్ర యకన్న, పివైఎల్ జిల్లా నాయకులు రాజశేఖర్, పిడిఎస్యు జిల్లా నాయకులు గోడిశాల మనోజ్, స్థానిక ఫీల్డ్ అసిస్టెంట్ జగన్, ఉపాధి కూలీలు నర్సయ్య, వీరన్న, వెంకన్న, మల్లయ్య, సునీత, వెంకటమ్మ, రజిత, నాగలక్ష్మి, స్వరూప పాల్గొన్నారు.

ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి : ఎస్పీ



నవతెలంగాణ-తొర్రూరు

పార్లమెంట్ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ అన్నారు. శుక్రవారం తొర్రూరు ప్రభుత్వ జెడ్‌పిఎస్ఎస్ హైస్కూల్, డిగ్రీ కళాశాలలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. పోలింగ్ కేంద్రాలలో వసతులపై ఆరా తీశారు. ఏర్పాట్లు అన్ని పకటిబందీగా ఉండాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీఐ సంజీవ్, ఎస్సైలు జగదీష్, రాంజీ నాయక్ పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ...

పెద్దవంగర : పెద్దవంగర పోలీసుస్టేషన్‌ను మహబూబాబాద్ ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రిసెప్షన్‌ను సందర్శించి సిబ్బందిని వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసుల వివరాలను ఆరా తీసి, త్వరగా పరిష్కరించాలన్నారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు. పాత నేరస్తులు, రౌడీషీటర్లపై నిరంతరం నిఘా ఉంచాలన్నారు. రోడ్డుప్రమాదాలు జరిగే చోట కారణాలు గుర్తించి, ప్రమాదాలు చోటుచేసుకోకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పార్లమెంట్ ఎన్నికలకు పోలీసులు పక్కడ్బందీగా విధులు నిర్వహించాలన్నారు. ఆయన వెంట సీఐ సంజీవ్, హెడ్ కానిస్టేబుల్ బాలాజీ, కానిస్టేబుళ్లు మహేష్, యాసిన్, అనిత ఉన్నారు.

ఆర్ఎస్ఎస్ మతోన్మాద బీజేపీని ఓడించండి



నవతెలంగాణ-బయ్యారం

మండల పరిధిలోని వెంకట్రాంపురం గ్రామపంచాయతీ పరిధిలోని దొమ్మరదాని చెరువులో పనిచేస్తున్న ఉపాధి కూలీల వద్ద సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి మోకాళ్ళ మురళీకృష్ణ కుండ గుర్తును గెలిపించాలని కోరుతూ శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశంలో ఆర్ఎస్ఎస్ మతోన్మాద- బిజెపి ప్రభుత్వం పౌర ప్రజాస్వామిక హక్కులను అణిచివేస్తూ ఫాసిస్టు పాలనను కొనసాగిస్తూ దేశంలోని ఖనిజ సంపదను భూములను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టటానికి చట్ట సవరణలు తీసుకొస్తుందని అన్నారు. తామిచ్చిన హామీలను కూడా అమలు చేయకుండా కాలయాపన చేస్తున్న ఈ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న ప్రజా ఉద్యమాలను, ప్రజాస్వామిక వాదులను క్రూరమైన నిర్బంధ చట్టాలను ప్రయోగించి అణిచివేస్తూ హిందుత్వ, మతోన్మాద ఫాసిస్టు పాలనను కొనసాగిస్తుందని అన్నారు. ఈ పరిస్థితుల్లో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ఆర్ఎస్ఎస్ మతోన్మాద బిజెపిని ఓడించాలని పిలుపునిచ్చారు. అనునిత్యం ప్రజలకోసం ప్రజా సమస్యల సాధన కోసం పౌర ప్రజా స్వామిక హక్కుల కోసం పోరాడే సిపిఐ ఎంఎల్ డెమోక్రసీ పార్టీ అభ్యర్థి మోకాళ్ళ కృష్ణ కుండ గుర్తునే గెలిపించాలని ఓటర్లకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డిఎల్‌సి నాయకులు తోకల వెంకన్న, రామచంద్రుల మురళి, పార్టీ కార్యకర్తలు కొత్త రాందాస్, తేజావత్ హుస్సేన్, బుక్య నరేష్, వల్లాల బిక్షం, బానోత్ జేత్యా, ఎం.వశ్రం, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ఎంపీ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సుంచు సంతోష్ పిలుపు నిచ్చారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి,పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డిల ఆదేశాల మేరకు వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కావ్య గెలుపు కోసం మండలంలోని మడిపల్లి గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షుడు వెన్నం సోమిరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సంతోష్ మాట్లాడుతూ రాబోయే ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్, బిజెపి అభ్యర్థులకు డిపాజిట్ దక్కకుండా చిత్తుచిత్తుగా ఓడించి కాంగ్రెస్ అభ్యర్థి కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమన్నారు. కాంగ్రెస్ గెలుపు కోసం గ్రామాలలో కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల పని చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామఇన్చార్జి,మాజీమండలాధ్యక్షుడు మెరుగు మల్లేశం గౌడ్, మహంకాళి సాయి మల్లు,వేర్పులవెంకన్న, వెంకటేశ్వర్లు,జగన్, యాదిరెడ్డి, మీనారెడ్డి, బుచ్చిరెడ్డి, కమ్మగాని వెంకన్న, చల్లా రవి, భార్గవ్, కిరణ్, మంజుల పాల్గొన్నారు.



మారిన ప్రచార తీరు.. కనిపించని ఆర్భాటాలు

- సోషల్ మీడియాపై భారీ ఆశలు- ఉపాధి క్షేత్రాలే.. ప్రచార వేదికలు
- జనాలు ఎక్కడుంటే అక్కడికే అభ్యర్థులు, నాయకులు

నవతెలంగాణ-మల్హర్‌రావు/తొర్రూరు

ఎన్నికల తేదీ దగ్గర పడటంతో ప్రచారం వేడెక్కింది. ఎన్నికలనగానే క్షేత్ర స్థాయిలో నాయకులు, కార్యకర్తలు అన్నీ తామై వ్యవహరించేవారు. పొద్దుపొడిచింది మొదలు అర్ధరాత్రి వరకు ప్రచార హడావిడిలో మునిగి తేలేవారు. ప్రచారానికి వచ్చిన అభ్యర్థికి ఘనస్వాగతం పలుకుతూ భారీ జనాన్ని సమీకరించేవారు. ప్రతి ఇంటి వద్ద పార్టీ జెండాలు కట్టి పోస్టర్లు అతికించేవారు. ఇదంతా ఒకప్పటి పరిస్థితి. ప్రస్తుతం ఎన్నికల ప్రచార తీరు మారింది. హంగు ఆర్భాటాలు లేకుండా ఓట్లు అడుగుతున్నారు. టెక్నాలజీ ప్రతి ఒక్కరికి దగ్గరైన నేపథ్యంలో సోషల్ మీడియాలో ప్రచారంపైనే భారీగా ఆశలు పెట్టుకుంటున్నారు.ఉదయం లేచింది మొదలు.. రాత్రి పొద్దుపోయే దాక రికార్డు కాల్స్‌తో ఫోన్లు, వాట్సప్ మేసేజ్‌లు, ఇన్‌స్టా ఫేస్‌బుక్, ఎక్స్, యూట్యూబ్ తదితర వేదికలను ఉపయోగించుకుంటూ ఆయా పార్టీల అభ్యర్థులు తమకే ఓటు వేయాలంటూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ఎందుకు వేయాలో కూడా వీటి ద్వారానే తెలియజేస్తున్నారు. పార్టీలు, అభ్యర్థుల వ్యక్తిగత విషయాలపైనా సమాచారాన్ని చేరవేస్తున్నాయి.ఎవరెవరు ఎలాంటి వారన్నది సామాజిక మాధ్యమాల ద్వారా చొప్పిస్తున్నారు. అంతేకాదు, ఎక్కువమంది జనం ఉండే ప్రాంతాలైన.. వాకింగ్ ప్రదేశాలు, ఉపాధి హామీ పనిచేసే చోట, ఆపార్ట్‌మెంట్ మీటింగ్ ఏరియాలు తదితర ప్రదేశాలకు వెళ్లి ఓటు వేయాలని కార్నర్ మీటింగ్‌లు పెడుతున్నారు. ఇంటింటి ప్రచారాలకు బదులు..ఇలాప్రచారాలు నిర్వహిస్తూ ప్రజలకు చేరువవయ్యేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రధాన పార్టీల అభ్యర్థులు పాటల ద్వారా ప్రచారం సాగిస్తున్నారు. గ్రామాల్లో కళాజాత బృందాలతో ప్రచారం చేస్తూ, పార్టీలకు సంబంధించిన ప్రసంగం, మేనిఫెస్టోను వివరిస్తూ ఓట్లు అడుగుతున్నారు.

ఉపాధి పని ప్రదేశాలే.. ప్రచార క్షేత్రాలు...

గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించాలంటే జన సమీకరణ రాజకీయ నాయకులకు పెద్ద సవాలుగానే మారుతుంది. ఖర్చు కూడా ఎక్కువే చేయాల్సి వస్తుంది. రాజకీయ పార్టీల సమావేశాలకు వచ్చేవారికి రూ.150 నుండి రూ.300 వరకు ఒక్కొక్కరికి చెల్లించాల్సి వస్తుంది. ఉపాధి హామీ పనులు జరిగే చోట జనం ఎక్కువగా ఉండటంతో ఎలాంటి ఖర్చు లేకుండా రాజకీయపార్టీల నాయకులు ఉపాధి క్షేత్రాలను ఎంచుకుంటున్నారు. ఉపాధి హామీ పనులు జోరుగా సాగుతుండటంతో ప్రతి గ్రామంలో రోజుకు 200 నుంచి 250 మంది కూలీలు పనులకు హాజరవుతున్నారు. పెద్ద గ్రామపంచాయతీలో కూలీల సంఖ్య ఎక్కువగానే ఉంటుంది. ఉదయం పూటనే ప్రచారానికి అనువైన సమయం కావడం, గ్రామాల్లో అనేక మంది ఉపాధి పనులకు వెళ్తుతుండటంతో నాయకులు కూలీల వద్దకు ప్రచారం నిర్వహిస్తూ కూలీల ఓట్లు రాబట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు.





కాళేశ్వరం అంతరాష్ట్ర చెక్‌పోస్ట్ వద్ద తనిఖీలు

నవతెలంగాణ-మహాదేవపూర్



మండలంలోని కాళేశ్వరం అంతర్రాష్ట్ర చెక్‌పోస్ట్ వద్ద శుక్రవారం ఎస్సై భవానిసేన్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా సరైన ధ్రువీకరణ పత్రాలు లేని వాహనదారులకు జరిమానా విధించి అనుమానితులను ప్రశ్నించి వదిలిపెట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ... పార్లమెంటు ఎన్నికల సందర్భంగా డబ్బు, మద్యం ఇతర అసాంఘిక శక్తులు అంతరాష్ట్ర చెక్‌పోస్ట్ నుండి రాకపోకలు కొనసాగుతున్నాయనే అనుమానంతో ఈ తనిఖీలు చేపట్టినట్టు ఎస్సై తెలిపారు.

విద్యా కుసుమాలకు సన్మానం

నవతెలంగాణ-మంగపేట



పదవ తరగతి వార్షిక పరీక్షల్లో సత్తాచాటి పదికి పది జీపీఏ సాధించిన మండలంలోని బిక్షంపేట గ్రామ విద్యా కుసుమాలు తాళ్లూరి గౌతమి, పర్వతం ఆనంద్‌లను శుక్రవారం ఆ గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. బిక్షంపేటలో ఏర్పాటు చేసిన ఓ ప్రత్యేక కార్యక్రమంలో గ్రామ పెద్దలు పగిడిపల్లి వెంకటేశ్వర్లు, సమ్మయ్య కలిసి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, వారి తల్లి దండ్రులను సత్కరించారు. పేద కుటుంబంలో పుట్టి ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ప్రతిభ కనబరిచిన గౌతమి, ఆనంద్ విద్యార్థులు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారని అభినందించారు.

ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

- మండలాలకు ప్రత్యేక అధికారుల నియామకం
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి







జిల్లాలో పార్లమెంటు ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. శుక్రవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పంచాయతీరాజ్, రెవెన్యూ, మండల ప్రత్యేక అధికారులు, సెక్టార్ అధికారులతో పోలింగ్ కేంద్రాలతో పాటు పోలింగ్ సిబ్బందికి చేయాల్సిన ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గ పరిధిలోని 317 పోలింగ్ కేంద్రా లలో ఎలాంటి లోటు పాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు 11వ తేది వరకు పూర్తి చేసినట్లు మండల ప్రత్యేక అధికారి, తహసీల్దార్, ఎంపిడిఓ సంయుక్తంగా సంతకంతో ధ్రువీక రణ నివేదికలు తీసుకోవాలని ఆర్డీఓకు సూచించారు. అన్ని మండలాలలో పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు పరిశీలనకు జిల్లా అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించినట్లు తెలిపారు. వయోవద్దులు, దివ్యాంగులు, గర్భిణీలు పోలింగ్ కేంద్రాలకు రావ డానికి ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలన్నారు. ఈ నెల 6 వరకు ఓటరు స్లిప్‌ల పంపిణీ పూర్తి చేయాలన్నారు. 12, 13 తేదీల్లో పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సిబ్బంది బస, భోజన ఏర్పాట్లు చేయాలన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలలో తక్కువ పోలింగ్ న మోదైన పోలింగ్ కేంద్రాల పరిధిలో ఓటర్లకు అవగాహన కల్పించి సంతకాల సేకరణ చేపట్టాలన్నారు. మండల ప్రత్యేక అధికారులుగా వి.నారాయణరావు(డీపీఓ-భూపాలపల్లి), పి నరేష్ (డీఆర్డీఓ-ఘనపుర్), కె శామ్యూల్(సీపీఓ-రేగొండ), ఎం విజయభాస్కర్(వ్యవసాయ అధికారి-కొత్తపల్లిగోరి), ఎ వెంకటేశ్వర్‌రావు(ఈడీ ఎస్సి కార్పొరేషన్-చిట్యాల), టి శైలజ(బీసీ సంక్షేమ అధికారి-టేకుమట్ల, డి సునిత(ఎస్సి అభివృద్ధి అధికారి-మొగుళ్ల పల్లి), డి సంజీవ రావు(జిల్లా ఉద్యానవనశాఖాధికారి-శాయంపేట)ని నియమించినట్లు తెలిపారు. స్వీప్ నోడల్ అధికారి, జెడ్పీ సీఈఓ విజయలక్ష్మి, ఆర్డీఓ మంగిలాల్, తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును నియోగించు కోవాలి

ప్రతి ఓటర్ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. శుక్రవారం స్వీప్ నోడల్ అధికారి, జెడ్పీ సీఈఓ విజయలక్ష్మీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ క్రీడా మైదానం నుండి జయశంకర్ విగ్రహం వరకు ఓట్ ఫర్ షూర్ నినాదంతో నిర్వహించిన 5కే రన్‌ను జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరేలు జెండా ఊపి ప్రారంభించారు. పోలింగ్ కేంద్రాల్లో వృద్ధులు, దివ్యాంగుల కోసం ర్యాంపులు, వీల్ చైర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఓటర్లకు సౌకర్యాలు కల్పిస్తున్నట్టు చెప్పారు. ప్రలోభాలకు గురికాకుండా ఓటును వినియోగించుకోవాలనానరు. ఎస్పి కిరణ్ ఖరే మాట్లాడుతూ... ఎలాంటి సంఘటనలు జరుగకుండా భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

ఈవీఎంల కేటాయింపు

సప్లిమెంటర్ ర్యాండమైజేష్ ద్వారా పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలు కేటాయిం చినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా తెలిపారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎంల కేటాయింపు ప్రక్రియకు సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ నిర్వహించారు. 15-వరంగల్ ఎస్సీ పార్లమెంటు స్థానానికి 42 మంది అభ్యర్థులు పోటీలో ఉండగా మూడు బ్యాలెట్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా పరిధిలోని 317 పోలింగ్ కేంద్రాలకు 127 శాతంతో ఈవీఎంలు కేటాయిస్తున్నట్లు తెలిపారు. సప్లిమెంటరి ర్యాండమై జేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలకు ఈ ఈవిఎంలు కేటాయింపు జాబితాను సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా ఎన్నికల అధికారి ధవీకరణ చేసిన ప్రతులను రాజకీయ పార్టీల అభ్యర్థులకు అందచేసినట్లు తెలిపారు. 4వ తేదీ నుండి 5వ తేదీ వరకు జరుగ నున్న హెం ఓటింగ్‌కు దరఖాస్తు చేసుకున్న 85 సంవత్సరాలు పైబడిన వయో వృద్ధులు, దివ్యాంగులకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు హెం ఓటింగ్ నిర్వహిస్తున్నామని అన్నారు. 5 నుండి 8వరకు ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వినియోగించుకోవచ్చన్నారు.

పకడ్బందీగా నిర్వహించాలి

హోమ్ ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ ఎలాంటి పొరపాట్లుకు తావు లేకుండా పకడ్బందిగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. 5వ తేదీ నుండి 8వ తేదీ వరకు జరుగ నున్న పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి పాఠశాలలో ఏర్పాట్లును పరిశీలించి తగు సూచనలు చేశారు. పోస్టల్ బ్యాలెట్ కేంద్రంలో ఓటర్ల సౌకర్యార్థం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలో 2072 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగిం చుకోనున్నట్లు తెలిపారు. మూడు పోలింగ్ బూత్‌లతోపాటు ప్రతి పోలింగ్ బూత్‌లో రెండు బాక్సులు ఏర్పాటు చేయాలన్నారు. హోమ్ ఓటింగ్ లో నియోజకవర్గంలో 78 మంది ఓటు హక్కు వినియోగించుకోనున్నట్లు తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ విని యోగానికి 17 పార్లమెంటు నియోజకవర్గాల వారిగా బాక్సులు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతి రోజు పోలింగ్ జరిగిన పోస్టల్ బ్యాలెట్ బాక్సులను పటిష్ట బద్రత, పోలీస్ ఎస్కార్ట్ మధ్య స్ట్రాంగు రూముకు తరలించాలని అన్నారు. అనంతరం స్ట్రాంగ్ రూమ్, ఈవీఎం, వీవీప్యాట్ గోదాము ను తనిఖీ చేసి పోస్టల్ బ్యాలెట్ భద్రత ఏర్పాట్లు పరిశీలించి తనిఖీ రిజిస్టర్లలో సంతకం చేశారు.

ఆయా కార్యాక్రమాల్లో కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, స్వీప్ నోడల్ అధికారి విజయలక్ష్మీ, సీపీఓ శామ్యూల్, ఉద్యాన అధికారి సంజీవరావు, బీసీ, ఎస్సి సంక్షేమ అధికారులు శైలజ, సునిత, ఆర్డీవో మంగీలాల్, టీడీపీ నుండి పాల్గుణ రావు, బీజేపీ నుండి మునేందర్, బీఆర్ఎస్ నుంచి సిహెచ్ ప్రవీణ్, ఐఎన్‌సి నుండి కెవి అశోక్, ఆమ్ ఆద్మీ నుండి సాయితేజ, మున్సిపల్ కమిషనర్ రాజేందర్, తహసీల్దార్ శ్రీనివాస్, ఎన్నికల విభాగం డీటీ అబ్బాస్ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీవి బోగస్ హామీలు : బీఆర్ఎస్



నవతెలంగాణ-చిట్యాల

కాంగ్రెస్ పార్టీవి బోగస్ హామీలు అని, రాష్ట్రంలో బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగిందని జెడ్పీటీసీ గొర్రె సాగర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు అరెపెల్లి మల్లయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని చింతకుంటరామయ్యపల్లి, చిట్యాల ఏలేటిరామయ్యపల్లి గ్రామాలలో పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉపాధి హామీ కూలీలను కలిసి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మారపల్లి సుధీర్ కుమార్‌ను గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ హయాంలోనే రైతు బంధు, రైతు బీమా లాంటి అద్భుతమైన పథకాలు అమలు చేశారన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బోగస్ హామీలతో అధికారంలోకి వచ్చి, ఇచ్చిన హామీలు అమలు చేయడంలేదన్నారు. ఎంపీ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మడికొండ రవీందర్‌రావు, పాండ్రాల వీరాస్వామి, టౌన్ అధ్యక్షులు బుర్ర శ్రీధర్, రమణాచారి, దామేర రాజు, పులి రవి, కందుల రమేష్, కట్కూరిరి రాజేందర్, బుట్టి ఉపేందర్ , లింగారెడ్డి, పోశాల రాజు, ఏకు ప్రవీణ్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ముమ్మర ప్రచారం



నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని పెద్దంపేట గ్రామంలో శుక్రవారం మంత్రి శ్రీధర్ బాబు, శ్రీను బాబు ఆదేశాల మేరకు ఉపాధి హామీ కూలీల పని ప్రదేశం వద్ద కాంగ్రెస్ నాయకులు ముమ్మర ప్రచారం చేశారు. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వంశీక్రిష్ణను గెలిపించి రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ గెలిస్తే ఇచ్చిన హామీల అమలు గురించి వివరించారు. మండల అధ్యక్షులు అక్బర్‌ఖాన్, జెడ్పీటీసీ గుడాల అరుణశ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి విలాస్‌రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కామిడీ శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు వామన్‌రావు, వరప్రసాద్, మహిళ నాయకురాలు ఒడేటి పద్మ, మాజీ సర్పంచులు పరిసబోయిన లచ్చయ్య యాదవ్, బల పోషం, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లేతకరి రాజబాబు, ఎస్‌టి సెల్ మండల అధ్యక్షులు చంద్ర మౌళి, మండల ప్రధాన కార్యదర్శి శంకరయ్య, తిరుపతి రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు షకీల్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

అన్నారం, నాగపల్లి గ్రామాల్లో...



మండలంలోని అన్నారం, నాగపల్లి గ్రామాలలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ముమ్మర ప్రచారం చేపట్టారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాపు, ఎంపీపీ రాణిబాయి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కటకం అశోక్, ఎంపీటీసీలు మంచినీళ్ల దుర్గయ్య, రెవెల్లి మమత నాగరాజు, పార్టీ మహిళా అధ్యక్షురాలు బందెల సత్యమ్మ, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కోట సమ్మయ్య, మైనార్టీ బ్లాక్ అధ్యక్షులు అశ్రర్ ఖురేషి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మెంగాని అశోక్, మండల అధికార ప్రతినిధి బుర్రి శివరాజు, సీనియర్ నాయకులు వెన్నపురెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ మెషినేని రవిచందర్‌రావు, యూత్ కాంగ్రెస్ జిల్లా సెక్రటరీ పర్వవేణి నాగేష్ యాదవ్, మైనార్టీ జిల్లా సెక్రటరీ గాయస్ ఖాన్, ఎడపల్లి మాజీ ఉపసర్పంచ్ మోతే సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ప్రధాన ఆస్పత్రి వైద్య బృందం పూజలు

నవతెలంగాణ-గణపురం

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో శుక్రవారం భూపాలపల్లి జిల్లా ప్రధాన ఆసుపత్రి వైద్యుల బృందం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అర్చకులు వారికి తీర్థ ప్రసాదాలను అందజేసి ఘనంగా సన్మానించారు.

చోరీకి గురైన జర్నలిస్టు కాలనీ బోర్డు

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని జర్నలిస్టులకు కేటాయించి పట్టాలిచ్చిన భూమిలో జర్నలిస్టు ఏర్పాటు చేసిన జర్నలిస్ట్ కాలనీ బోర్డును గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించిన ఘటన గురువారం రాత్రి చోటుచేసుకుంది. శుక్రవారం జర్నలిస్టులు గమనించి స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసామని త్వరలో దుండగులను గుర్తించి శిక్షిస్తామని ఎస్సై చక్రపాణి తెలిపారు.

ఉపాధి హామీ కూలీకి గాయం

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని కుదురుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పనికి వెళ్లిన గోగుల మంజులకు ప్రమాదవశాత్తు చేతికి గాయమైంది. శుక్రవారం వాటర్ హార్వెస్టింగ్ పాండ్ పనికి వెళ్లిన మంజులకు గడ్డపార తగిలి అర చేతిలో గాయమైంది. ఆమెను చికిత్స నిమిత్తం మహాదేవపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న ఉపాధిహామీ ఏపీఓ రమేష్ ఆసుపత్రికి వెళ్లి గాయాలైన కూలిని పరామర్శించి వివరాలు తెలుసుకున్నారు.

10వ తరగతి తొలి పరీక్ష, తొలి ప్రతిభ పట్టా తొలి మధుర జ్ఞాపకం

- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి



ప్రతి విద్యార్థికి పదవ తరగతి తొలి పరిక్ష, తొలి ప్రతిభ పట్టా తొలి మధుర జ్ఞాపకమని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయ కలెక్టర్ ఛాంబర్‌లో పదవ తరగతి పరీక్షలలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించి 10 జీపీఏ సాధించిన కస్తూర్బాగాంధీ విద్యాలయం చిట్యాలకు చెందిన కొత్తూరు అంజన, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పెద్దాపూర్ కు చెందిన ఊరుగొండ సాహిత్య, గాంధీ నగర్‌లోని మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాలకు చెందిన గడ్డం అక్షయ, ముత్యాల అభినయను సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... గురువులు, విద్యార్థులు, తల్లిదండ్రుల సమిష్టి కృషి ప్రోత్సాహం వల్లే ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నట్టు తెలిపారు. కష్టపడి చదివి మొదటి స్థానం సాధించడం గొప్ప విషయమని అన్నారు. భవిష్యత్తులో కూడా ఉన్నత చదువులు చదివి ప్రజలకు సేవలు అందించే స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేసిన ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ ఎస్ రామ్‌కుమార్, చిట్యాల ఎంఈఓ కొడెం రఘుపతి, ఏఎంఓ కాగితపు లక్ష్మణ్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు టి శాంత, ఆశీర్వాదం, పరీక్షల విభాగం సహాయకులు కుసుమ కృష్ణ మోహన్, ప్రత్యేక అధికారి సుమలత, అకౌంటెంట్ మీనా, పెద్దాపూర్ జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం టి శాంత, ఉపాధ్యాయులు సంతోష్ రెడ్డి, ఊరుగొండ సాహిత్య విద్యార్థిని తండ్రి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

బర్త్‌సర్టిఫికెట్స్ మంజూరులో అధికారుల నిర్లక్ష్యం : డీవైఎఫ్ఐ

నవతెలంగాణ - ములుగు



పిల్లల డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికేట్ మంజూరులో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్ ఆరోపించారు. శుక్రవారం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయ ఏవో రాజ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేసి ఆయన మాట్లాడారు. ఉన్నత చదువుల కోసం డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికేట్ అవసరం ఉన్నందున ఆయా సర్టిఫికెట్ కోసం ప్రభుత్వ ఆస్పత్రిలో అడిగితే దాదాపు 2000 నుండి 2020 వరకు ప్రభుత్వ ఆసుపత్రిలో డేటా నమోదు కాలేదని, ఆన్లైన్ సేవలు అందుబాటులోకి రాకపోవడంతో కొందరు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే రికార్డులలో, ఆన్లైన్లో నమోదు చేయకపోవడంతో ఎలాంటి ఆధారాలు లేక పలు కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయన్నారు. లేట్ డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్ కోసం ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగుల వాగ్మూలంతో పాటు వివిధ సర్టిఫికెట్స్ జతచేసి అప్లై చేసుకుంటే తహసీల్దార్ కార్యాలయ అధికారులు ఆర్ఐ, ఏఎస్ఓ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. నెలల తరబడి మంజూరు చేయకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఉన్నతాధికారులు స్పందించి సదరు అధికారులపై చర్యలు తీసుకొని తొందరగా సర్టిఫికెట్స్ మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే ఎలక్షన్ కమిషన్ అనుమతులు తీసుకొని ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొడపాక చంటి, రజనీకాంత్, కన్నయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.

మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలి : ఎమ్మెల్యే జీఎస్సార్

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు
- దేశాన్ని రక్షించాల్సిన బాధ్యత మనదే
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు

నవతెలంగాణ-భూపాలపల్లి



దేశంలో కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ధ్వంసం చేస్తు, ఆదాని అంబానికి కొమ్ము కాస్తున్న మోదీ ప్రభుత్వాన్ని వచ్చే ఎంపీ ఎన్నికలలో గద్దె దించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు(జీఎస్సార్) పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఏఐటీయూసీ కొమురయ్య భవన్‌లో సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజుకుమార్ అధ్యక్షతన వరంగల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య గెలుపు కోరుతూ సీపీఐ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే హాజరై మాట్లాడుతూ.. దేశంలో మోదీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను మార్చనున్నారని అన్నారు. నాలుగు నల్ల చట్టాలను తెచ్చి రైతుల నడ్డి విరిచారన్నారు. సంవత్సరానికి 2కోట్ల ఉద్యోగాలు ఇస్తానని మోసం చేశారని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన హమీలను నెరవేర్చలేదని అన్నారు. త్యాగాల కుటుంబం నుండి వచ్చిన రాహుల్ గాంధీని ప్రధాని చేయాలని కోరారు. జిల్లా కేంద్రంలో ఉన్న పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇస్తానని అన్నారు.13 న జరిగే ఎంపి ఎన్నికలలో వరంగల్ ఎంపిగా డాక్టర్ కడియం కావ్యను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాస్‌రావు మాట్లాడారు. మోదీ నియంతృత్వ పాలన నుండి దేశాన్ని రక్షించవలసిన బాధ్యత కమ్యూనిస్టులు, ప్రజలపై ఉందని అన్నారు. కార్పోరేట్ కంపెనీలు, గుజరాతి పెట్టుబడిదారుల కు దేశ సంపదను మోడీ అప్పనంగా కట్టబెడుతున్నాడని మండిపడ్డారు. 400 సీట్లు గెలిస్తే ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ రిజర్వేషన్లను మారుస్తామని బాహటంగానే బిజెపి మోదీ చెప్పారన్నారు. దేశంలో మతతత్వ రాజకీయాలను ప్రోత్సహిస్తూ రాజకీయ పబ్బంగడుపుతున్నారని మండిపడ్డారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన విభజన హమీలు ములుగులో గిరిజన యూనివర్సిటి,బయ్యారం ఉక్కు ప్యాక్టరీ, కాజీపేట రైల్వే ప్యాక్టరీ లాంటి హామీలను నెరవేర్చలేదన్నారు. బీజేపీ, బీఆర్ఎస్‌కు బుద్ధి చెప్పేలామ వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అయిత ప్రకాష్ రెడ్డి, సీపీఐ జిల్లా సమితి నాయకులు మోటపలుకుల రమేష్, మహబుబాబాద్ జిల్లా కార్యదర్శి విజయసారధి, నాయకులు పంజాల రమేష్, మామి డాల సమ్మిరెడ్డి కొరిమి సుగుణ, పట్టణ కార్యదర్శి సొతుకు ప్రవీణ్ కుమార్, క్యాతరాజు సతీష్, కుడుదుల వెంకటేష్, ఏఐటియుసి నాయకులు గురిజపెల్లి సుధాకర్ రెడ్డి, జి శ్రీనివాస్,ఎం విజేందర్, తదితరులు పాల్గోన్నారు.

'గడ్డం వంశీని ఆదరించి గెలిపించాలి'

నవతెలంగాణ-మల్హర్‌రావు

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రమైన తాడిచెర్లలో కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీని ఆదరించి గెలిపించాలని భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ ఎస్సిసెల్ అధ్యక్షుడు దండు రమేష్, ఎంపిపి చింతలపల్లి మలహల్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య ఉపాధి కూలీలను అభ్యర్థించారు. తాడిచెర్లలోని ఈదుల,కోమటి కుంట తదితర చెరువుల్లో ఉపాధి పనులు చేస్తున్న ఉపాధి కూలీల వద్ద ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ రాజమ్మ, సింగిల్ విండో వైస్ చైర్మెన్ ప్రకాష్ రావు, డైరెక్టర్లు ఇప్ప మొండయ్య, వొన్న తిరుపతిరావు, జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ జంగిడి శ్రీనివాస్, డివిజన్ యూత్ నాయకుడు రాహుల్,యూత్ అధ్యక్షుడు గడ్డం క్రాంతి, మంథని రాజ సమ్మయ్య,కాంగ్రెస్ నాయకులు నేరేడుకొమ్మ రాజేశ్వర్‌రావు, ఐత రాజిరెడ్డి, కేశారపు చెంద్రయ్య, బండి స్వామి, ఇందారపు చెంద్రయ్య, కుంట సది,జంగిడి సమ్మయ్య,రాగం రమేష్,రావుల అంజయ్య,రాజు నాయక్,బొబ్బిలి రాజు,అర్ని ఉదయ్, మేనం సతీష్, శ్రీనివాస్, మదు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

100 శాతం ప్రసవాలు జరిగేలా చూడాలి

- జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ

నవతెలంగాణ- ములుగు



ప్రభుత్వ ఆసుపత్రిలో 100 శాతం ప్రసవాలు జరిగేలా వైద్యాధి కారులు చర్యలు తీసుకోవాలని జిల్లా అదరపు కలెక్టర్ శ్రీజ తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ములుగు జిల్లాలోని జిల్లా ఆస్పత్రి వైద్యాధికారులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్ ఏటూరు నాగారం, వెంకటాపురం వైద్యాధికారులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులకు శుక్రవారంనెలవారీ సమీక్షా సమావేశం నిర్వహించి ఆమె మాట్లాడారు. గిరిజనులకు ఉత్తమ సేవలు అందించాలని ఆదేశించారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో ప్రసవాలు ప్రోత్సహించొద్దన్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవానికి చేరువలో ఉన్న వారి వివరాలను ప్రదర్శించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను డిప్యూటీ డీఎంహెచ్ఓ సందర్శించాలని, మాతా శిశు సంరక్షణ సేవలపై పర్యవేక్షించాలన్నారు. వ్యాధి నిరోధక టీకాలు, ఎంట్రీస్ టీకాల వివరాలను ఆన్లైన్‌లో అప్డేట్ చేయాలన్నారు. క్షయ రహిత సమాజాన్ని నిర్మించాలని కోరారు. తెలంగాణ డయాగ్నొస్టిక్ హబ్ సేవలు మెరుగుపరచుకోవాలని అన్నారు. జాతీయ కీటక జనత నియంత్రణ కార్యక్రమం పై యాక్షన్ ప్లాన సిద్ధం చేసుకోవాలని అన్నారు. వెంకటాపురం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్యాధికారులతో సమావేశమై ఆసుపత్రికి కావలసిన ఇన్ఫ్రాస్ట్రక్చర్ వివరాలు అందించాలని కోరారు. ఏటూర్ నాగారం కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ప్రత్యేక వైద్యం నిపుణుల సేవలు అందేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో డీఎంహెచ్ఓ అప్పయ్య, జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ జగదీష్, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరింటెండెంట్ డాక్టర్ సురేష్, వెంకటాపురంకమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్యాధికారులు, ప్రోగ్రాం ఆఫీసర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, జిల్లా కార్యాలయం డెమో తిరుపతయ్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా 'లక్ష్మణ్‌రావు' జన్మదిన వేడుకలు

నవతెలంగాణ - ములుగు



బీఆర్ఎస్ ములుగు మండల అధ్యక్షులు పాలేపు శ్రీనివాస్ ఆధ్వ ర్యంలో శుక్రవారం బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్‌రావు జన్మదిన వేడుకలు కార్యకర్తలతో కలిసి జిల్లా పార్టీ కార్యాల యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ ములుగు జిల్లా సీనియర్ నాయకులు గంద్రకోట సుధీర్‌యాదవ్, ముద్దానుపెల్లి మోహన్, వేల్పూరి సత్యనారాయణరావు, కాసిందేవిపేట ఎంపీటీసీ స్వామి రావు, బండారు పల్లి ఎంపీటీసీ ఇండ్ల సుజాతరాజు, పార్టీ ములుగు జిల్లా యూత్ అధ్య క్షులు కొగిలా మహేష్, ములుగు మండల ఉపాధ్యక్షులు కవ్వంపల్లి బాబు, మైనార్టీ ములుగు మండల అధ్యక్షులు రాజా హుస్సేన్, సీనియర్ నాయకులు సత్యనారాయణరావు, నాసర్, తదితరులు పాల్గొన్నారు.

గోవిందరావుపేట :

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్‌రావు జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో మండల అధ్యక్షులు లాకావత్ నరసింహ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో ఎంపీపీ సూడీ శ్రీనివాసరెడ్డి భారీ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీటీసీ వెలిశాల స్వరూప, మోహన్ రాథోడ్, పథ్వీరాజ్ ఉట్ల, చుక్క గట్టయ్య, లకావత్ చందులాల్, తాటికొండ శ్రీనివాసాచారి, అక్కినపల్లి రమేష్, నామ్ పూర్ణచందర్, మాలోత్ గాంధీ, వి నరేందర్, కె నాగేశ్వరరావు, మువ్వ భాను పి గోపి, ఏ హనుమంతరావు, ఎస్ రవీందర్ రావు, అజ్మీర సురేష్, ఉట్ల మోహన్, జె రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

మంగపేట :

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్‌రావు జన్మదిన వేడుకలను మండలశాఖ అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ ఆధ్వ ర్యంలో మండల కేంద్రంలోని కస్తూరిబాయి వృద్ధాశ్రమంలో ఘనంగా నిర్వహించారు. వృద్ధులకు పండ్లు, స్వీట్లు, పంపిణీ చేసి 25 కిలోల బియ్యం అందజేశారు. మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, మేడారం ట్రస్ట్ బోర్డ్ మాజీ డైరెక్టర్ చికాలామర్రి రాజేందర్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు తోలెం నర్సింహరావు, మండల ఉపాధ్యక్షులు చిట్టీమల్ల సమ్మయ్య, పీఏసిఎస్ డైరెక్టర్ నర్రా శ్రీధర్,మండల ఆర్గనైజేషన్ సెక్రటరీ చల్లగురుగుల తిరుపతి, మండల నాయకులు చీకీర్తి సుధాకర్, గుడిసెవా నాగేశ్వరావు, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌కు తాడిచెర్ల విద్యార్థిని ఎంపిక

ప్రధానోపాధ్యాయుడు భాస్కర్‌రావు



నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్లలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేసిన తాండ్ర నక్షత్ర సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ తెలంగాణ వెల్ఫేర్ రెసిడెన్షియల్ రంగారెడ్డి జిల్లాలోని రాజేంద్రనగర్ కళాశాలలో బైపైసీలో మొదటి ఫేస్ లోనే సీట్ సాధించినట్టు పాఠశాల ప్రధానోపా ధ్యాయులు మల్కా భాస్కర్‌రావు శుక్రవారం తెలిపారు. సీటు సాధించిన నక్షత్రను ప్రధానోపా ధ్యా యులు, ఉపాధ్యాయులతోపాటు పలువురు అభినందించారు. ఇటీవల విడుదలైన పదోవతరగతి వార్షిక ఫలితాలలో నక్షత్ర 9.5 జీపిఏ సాధించి మండల టాపర్‌గా నిలవడం మరో విశేషం. ప్రయివేటు విద్యా సంస్థలకు ధీటుగా తాడిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2024 వార్షిక ఫలితాలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించింది. ఉపాధ్యాయులు తిరుపతి, కుమారస్వామి, సత్యనారాయణ,జయభాస్కర్,జగన్ నాయక్, శివలింగం, శ్రీనివాస్, స్వర్ణలత, సవిత, మహేష్, వినోద్ కుమార్ ఆనందం వ్యక్తం చేశారు.

రోగులకు పండ్లు పంపిణీ చేసిన లక్ష్మీ నరసింహారావు

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటిడిఏ



బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు జన్మదిన వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లను పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని ఆయన ఇంటి వద్ద బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గడదాసు సునీల్, నాయకులు కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి బ్లడ్ డోనేషన్ రక్తనిధికి అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ అంతటి విజయ నాగరాజు, పీఏసీఎస్ చైర్మన్ కునూరు అశోక్ గౌడ్, సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, తాడూరి రఘు, బాస పుల్లయ్య, కునూరు మహేష్ గౌడ్, గండేపల్లి నర్సయ్య, సప్పిడి వెంకట్రాంనర్సయ్య, దన్నపునేని కిరణ్, కుమ్మరి చంద్రబాబు, ఎజాజ్, మండల కో ఆప్షన్ ఖలీల్, వావిలాల రాంబాబు, లొటపెటల రాజేష్, బట్టు రమేష్, సంఘం నేతాజీ, దేపాక శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

జలమా.. గరళమా..!

ఇంటి బోరుతో నీటి వ్యాపారం

మినిరల్ వాటర్ అంటూ కలుషిత నీటి విక్రయం

కనీస ప్రమాణాలు పాటించని వైనం..

ఏజన్సీలో నీటి వ్యాపారంపై నజర్ ఏదీ?

నవతెలంగాణ-వెంకటాపురం

గ్రామీణ ప్రాంతాల్లో నీటి శుద్ధ ప్లాంట్ల సంఖ్య విపరీతంగా పెరిగిపోతున్నాయి. వేసవికాలంలో నీటి కొరతతో వీటికి గిరాకీ పెరిగింది. దాంతో ప్లాంట్లలో నీటి శుద్ధి చేసే పని నిర్లక్ష్యంగా జరుగుతున్నట్టు తెలుస్తోంది. నీటిని నిల్వ చేసే డబ్బాలను శుద్ధి చేయకుండానే రోజు పాకురు పట్టిన డబ్బాల్లో నింపి సరఫరా చేస్తున్నారు. ఆ డబ్బాల్లో నాచు పేరుకపోయి డబ్బాలు నలుపు రంగులోకి మారుతున్నాయి. వినియోగదారులు ప్రశ్నిస్తే 'మీ ఇష్టం ఉంటే తీసుకోండి లేదంటే లేదు' అంటూ సమాధానమిస్తున్న పరిస్థితి. దిక్కుతోచని స్థితిలో వాటినే కొనుగోలు చేయాల్సి వస్తుందని విక్రయదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇందుకు ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని వాటర్ ప్లాంట్‌లే నిదర్శనం.

వెంకటాపురం మండలంలో మొత్తం 5 వాటర్ ప్లాంట్లు (ఒక్కోటి 2000 లీటర్ల సామర్థ్యం) ఉన్నాయి. ప్రతి రోజూ 500 క్యాన్‌ల నీటి విక్రయం జరుగుతోంది. కాగా ఇంట్లోనే బోరుబావులకు యంత్రాలను తగిలించి అనధికారికంగా నిర్వహిస్తున్న నాలుగు వాటర్ ప్లాంట్‌లో నీటిని ఏప్రిల్‌లో మిషన్ భగీరథ సబ్ డివిజన్ ఏటూర్‌నాగారానికి చెందిన అధికారులు సేకరించి మిషన్ ల్యాబ్‌లో పరిశీలించారు. అందులో మూడు వాటర్ ప్లాంట్‌లో నీరు తాగడానికే పనికిరావని, ఆ నీటిలో (పీపీఎం) స్థాయి సక్రమంగా లేదని,





ఆ నీరు తాగితే అనారోగ్యం పాలవుతారని అధికారులు నివేదికిచ్చారు. అయినా బ్యూరో ఆఫ్ ఇండియా స్టాండర్స్ (బీఎస్ఐ) అనుమతులు లేకుండానే నీటి విక్రయాలు చేపడుతూ దోపిడీకి పాల్పడుతున్నారు. సంబంధిత అధికారులు కూడా 'మామూలు'గా వదిలేస్తున్నారు. వాటర్ ప్లాంట్ల నిర్వాహకులు పాడిందే పాట ఆడిందే ఆటగా మారు తోంది. దాంతో మినీరల్ దందాపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ కరువైందనే విమర్శలొస్తున్నాయి. ఇప్పటికైనా ములుగు జిల్లా కలెక్టర్ స్పందించి మండలంలో నిబంధనలకు విరుద్ధంగా, నాణ్యత ప్రమాణాలు పాటించకుండా, రావడానికి పనికిరాదని అధికారులు ధవీకరించిన వాటర్ ప్లాంట్ లపై చర్యలు తీసుకొని ప్రజల ప్రాణాలు కాపాడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ప్రతి ప్లాంట్‌కూ అనుమతి తప్పనిసరి

ప్రతి నీటి ప్లాంట్‌కు (బీఎస్ఐ) ధ్రువీకరణ పత్రం, ట్రేడ్ లైసెన్సు, ఆహార కల్తీ నియంత్రణ, తూనికలు కొలతలు శాఖ అనుమతి తప్పనిసరి. నీటి ప్రమాణాలు పరిశీలించేందుకు ప్రయోగశాల పరిశుభ్రత పాటించాలి. వాల్టా చట్టం కింద రెవెన్యూ, భూగర్భ జల వనరుల శాఖ నుంచి అనుమతులు తీసుకోవాలి. పరికరాలు నిబంధనల ప్రకారం వాడాలి. నీటిని నింపే డబ్బాలు, క్రమం తప్పకుండా శుభ్రం చేయాలి. నిర్ణీత మోతాదులో నీటిని మినరల్స్ ఉండేలా చూసుకోవాలి. ఇందుకు మైక్రో బయాలజీ, కెమిస్టు నిపుణులను నియమించుకోవాలి. కానీ ఒక్క ప్లాంట్‌లో కూడా నిపుణుల నియామకాలు లేవు.

నిబంధనలు బేఖాతర్...?

ఏజెన్సీ మండలం వెంకటాపురంలో పుట్టగొడుగుల్లా వాటర్ ప్లాంట్లు పుట్టుకొస్తున్నాయి. పాకురున్న ట్యాంకుల్లోనే నీటిని నిలువ చేసి ప్రజలకు సరఫరా చేస్తున్నారు. తుప్పు పట్టిన యంత్రాలే కాకుండా ఏండ్ల తరబడి వాడుతున్న క్యాన్లనే వినియోగిస్తున్నారు. దాంతో నాచు, పాకరు పేరుకుపోయి కలుషితమైన నీటినే విక్రయిస్తున్నారు. బీఎస్ఐ అనుమతులు లేకుండా నిబంధనలు బేఖాతార్ చేస్తూ ప్రజలకు కలుషిత నీటిని అంటగట్టి సొమ్ము చేసుకుంటున్నారు. ఫలితంగా ఆ నీటిని తాగిన ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. కొందరు ప్లాంట్ల నిర్వాహకులు డబ్బులే పరమావధిగా నీటి వ్యాపారం చేస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. వాటర్ ప్లాంట్ వద్ద మామూలు వాటర్ క్యాన్‌కు రూ.10, ఆటోలో తరలిస్తే రూ.15, కూలింగ్ వాటర్ క్యాన్‌కు రూ.30, ఆటోలో తరలిస్తే రూ.40 చొప్పున నాణ్యత లేని నీటిని విక్రయిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

మినిరల్ వాటర్ ప్లాంట్లపై పర్యవేక్షణ ఏదీ?



మండలంలో ఎటువంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న వాటర్ ప్లాంట్లపై చర్యలు తీసుకోవాలి. ఎటువంటి ప్రమాణాలు పాటించకుండా క్యాన్ నీటిని మాములుగా అయితే రూ.10 నుండి రూ.15, కూలింగ్ నీరు అయితే రూ.45 వరకు విక్రయిస్తూ ప్రజల జేబులకు చిల్లు చేస్తున్నారు. అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. వెంటనే కలెక్టర్ స్పందించి నిబంధనలు పాటించని వాటర్ ప్లాంట్లపై చర్యలు తీసుకోవాలి.

-కట్ల నరసింహచారి, రంగరాజపురం

అధికారుల పర్యవేక్షణ శూన్యం



ప్రజలు మినిరల్ వాటర్‌కు అలవాటు పడ్డారు. ఇదే అదనుగా భావించి మండలంలో ఎటువంటి అనుమతులు లేకుండా పుట్టగొడుగుల్లా వాటర్ ప్లాంట్లు వెలిశాయి. ప్లాంట్లలో కనీస నిబంధనలు పాటించడం లేదని అధికారులకు చెబితే ఒకరిపై ఒకరు మాకు సంబంధం లేదంటూ ప్రధాన శాఖలు దాట వేస్తున్నాయి. ఏప్రిల్‌లో అధికారులు ప్లాంట్ల నీరు సేకరించి పరిశీలించారు. తాగడానికి పనికిరావు అంటూ అధికారులు ధ్రువీకరణ చేశారు. అయినా మండల అధికారుల్లో స్పందన కరువైంది.

- గ్యానం వాసు, సీపీఐ(ఎం) ములుగు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు



జెడ్పీటీసీ తుమ్మల హరిబాబు తల్లి మృతి

నవతెలంగాణ-గోవిందరావుపేట

జడ్పిటిసి తుమ్మల హరిబాబు తల్లి తుమ్మల టాన్యరాణి (బుజ్జమ్మ) శుక్రవారం మండల కేంద్రంలోని వారి నివాస గృహంలో తుది శ్వాస విడిచారు. వృద్ధురాలు అయిన హరిబాబు తల్లి వేసవి తీవ్రతకు తట్టుకోలేక మృతి చెందారు. శనివారం ఉదయం 7గంటలకు మండల కేంద్రంలో అంత్య క్రియలు నిర్వహిస్తారని హరిబాబు కుటుంబీకులు తెలిపారు. హరిబాబు తల్లి మరణ వార్త విని పలు రాజకీయ పార్టీల నాయకులు అభిమానులు కార్యకర్తలు మహిళలు బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హరిబాబు కుటుంబానికి సంతాపం తెలిపారు. హరిబాబుది మొదటి నుండి రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం కావడంతో రాష్ట్రవ్యాప్తంగా హరిబాబు రాజకీయంగా సుపరిచితులు అయినందున నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజల సందర్శనార్థం రేపు ఉదయం వరకు వారి స్వగృహంలో పార్థివ దేహాన్ని అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. అనంతరం అంత్యక్రియలను నిర్వహిస్తామని అన్నారు.



బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-మంగపేట

గురువారం సాయంత్రం రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన మండలంలోని కమలాపురం గ్రామానికి చెందిన బండెల సాంబయ్య కుటుంబానికి ఉమ్మడి వరంగల్ జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం మరియు మండల ఫోటోగ్రాఫర్ల సంక్షేమ సంఘం నుండి లక్ష రూపాయల చెక్కును ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు గాదె లింగమూర్తి, సీనియర్ నాయకులు గడదాసు సునిల్ కుమార్, వడ్లకొండ శ్రీనివాస్ లు అందజేశారు. శుక్రవారం సాంబయ్య అంత్య క్రియల్లో పాల్గొన్న సంఘం జిల్లా, మండల కార్యవర్గ సభ్యులు ముందుగా సాంబయ్య మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. సాంబయ్య ఉమ్మడి వరంగల్ జిల్లా సంఘంలో శాశ్వత సభ్యత్వం ఉన్నందున సంఘం నుండి 60 వేలు, రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందినందున మరో 10 వేలు, మంగపేట మండల సంఘం నుండి 30 వేలు ఆర్థిక సమాయం అందజేసినట్లు తెలిపారు. లక్ష రూపాయలను సాంబయ్య ఇద్దరు పిల్లల పేరున చెరో 50 వేలను బ్యాంకులో ఫిక్స్ డ్ డిపాజిట్ చేసి వారికి అందజేయనున్నట్లు తెలిపారు. మండల ఫోటో గ్రాఫర్ల సంఘం నుండి దాతల సహాయంతో సేకరించిన నిధులను సైతం సాంబయ్య దశదినకర్మ రోజుల అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గడదాసు సునీల్ కుమార్, కోశాధికారి వెన్నం సత్యనారాయణ, ఉపాధ్యక్షులు కందికొండ శ్యామ్, రెడిన్ డిజీ ప్రెస్ రాము, ఉపాధ్యక్షుడు వడ్లకొండ శ్రీనివాస్, మండల సంఘం అధ్యక్షుడు అక్క పెల్లి నరేష్, మండల ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి కార్తీక్, కోశాదికారి వడ్లకొండ ప్రవీణ్ కుమార్, సభ్యులు కోడం రాజు, పల్లాపు రమేష్, శివ మహేష్, ఇప్పాల నరేష్, ఉగ్గమల్ల గణేష్, తదితరులు పాల్గొన్నారు.

సీఆర్పీఎఫ్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్

నవతెలంగాణ-మహాదేవపూర్

త్వరలో జరుగనున్న లోక్ సభ ఎన్నికల దృష్ట్యా మండలంలోని కాళేశ్వరంలో శుక్రవారం సాయంత్రం మహదేవపూర్ సిఐ రాజేశ్వరరావు ఆధ్వర్యంలో కాళేశ్వరం ఎస్సై భవాని సేన్ సీఆర్పీఎఫ్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకునేలా, వారిలో విశ్వాసాన్ని పెంపొందించే చర్యల్లో భాగంగా కార్యక్రమం చేపట్టారు. స్తానిక శ్రీపాద విగ్రహం దగ్గర నుండి పురవీధుల గుండా కవాత్ నిర్వహించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా ,స్వచ్ఛదంగా ఓటు వినియోగించుకోవాలని వారు అన్నారు. గొడవలు,ఘర్షణలకు పాల్పడితే బైండోవర్ల పాలవుతారని అన్నారు.

ఏకగ్రీవంగా సదర్ ఎన్నిక

నవతెలంగాణ-మహాదేవపూర్

మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం జామ మసీద్‌లో ముస్లీం సోదరుల అధ్వర్యంలో శుక్రవారం సదర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జగిరింది. సదర్ గా సయ్యద్ సమద్, నాయబ్ సదర్‌గా షేక్ జానీ, కోశాధికారి గా ఎస్డీ ఖాజపాష, కమీటి మెంబర్లుగా ఎండి దీన్ మహ్మద్, ఎండి హాజీబాబా సయ్యద్ పాష, సయ్యద్ వాజీద్, రయాన్ ఖాన్, ఎండి నెలియాజ్, షేక్ దీన్ మహ్మద్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈమ్మమ్ సయ్యద్ నీసర్, మౌజన్ శాఫిక్, షేక్ శేకీల్,కైసర్,మసుద్ నబి పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగించుకోవాలి : కలెక్టర్

నవతెలంగాణ - ములుగు

పార్లమెంట్ ఎన్నికల్లో విధులు నిర్వర్తించే ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం తెలిపారు.పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కోసం ములుగు జిల్లా కేంద్రంలోని సంక్షేమ భవన్ లో ఫెలిసిటేషన్ కేంద్రం ఏర్పాటు చేశామన్నారు. ఈ నెల 4 తేదీ నుంచి 8వ తేదీ వరకు అర్హులైన ఉద్యోగులందరూ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవాలని పేర్కొన్నారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోనున్న ఓటర్లు ఎన్నికల సంఘం సూచించిన విధంగా ఏదేని గుర్తింపుకార్డుతోపాటు ఓటరు స్లిప్పు వెంట తెచ్చుకోవాలని తెలిపారు. ఓటర్లు ఇబ్బంది పడకుండా నీడ కొరకు షామియానాలు, కుర్చీలు, మంచినీరు, ఫ్యాన్లు ఏర్పాటు చేశామన్నారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటలకు వరకు పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి సమయం కేటాయించినట్లు తెలిపారు. ములుగు నియోజకవర్గంలో ఫారం 12 డి ద్వారా 85 ఏళ్ల వయసు పైబడ్డ వృద్ధులు, దివ్యాంగులు, ఎస్సెన్షియల్ ఓటర్లు మొత్తం 78 మంది ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్ మంజూరు చేశారు. నేడు 44 మంది ఓటర్లు ఇంటి వద్దనే ఉండి తమ ఓటు హక్కు వినియోగించుకున్నారన్నారు. 4, 6 వ తేదీ లలో నిర్వహించనున్న హెూమ్ ఓటింగ్‌ను మిగిలిన 33 మంది వినియోగించు కోవలని ప్రకటనలో పేర్కొన్నారు.




మహిళ క్రీడాకారుల స్పందన అభినందనీయం

ఉమ్మడి జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి చాగంటి శ్రీనివాస్

నవతెలంగాణ - ములుగు

మహిళ క్రీడాకారుల స్పందన అభినందనీయం అని ఉమ్మడి జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి చాగంటి శ్రీనివాస్ అన్నారు. హైదరబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 28 సెంటర్ల లో ఉచిత వేసవి క్రికెట్ శిబిరాలు నిర్వహిస్తున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా క్రికెట్ ఆధ్వర్యంలో ములుగు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మైదానంలో నిర్వహిస్తున్న ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని శుక్రవారం ఆయన సందర్శించి మాట్లాడారు. జంబో క్రికెట్ కిట్, మట్టింగ్ వికెట్ తో పాటు అన్నిరకాల క్రీడా వసతి సౌకర్యాలు, కోచింగ్ నైపుణ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. 13 రోజులుగా సుమారు 100 మంది యువ క్రీడాకారులకి బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ విభాగాల్లో తర్ఫీదిస్తున్నట్టు చెప్పారు. ములుగు జిల్లా నుండి గతంలో ఎందరో ఉమ్మడి జిల్లా నుండి జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలకు ప్రాతినిధ్యం వహించిన ఘనత ములుగుదని అన్నారు. రానున్న రోజుల్లో క్యాంపు ముగిసిన వెంటనే అంతర్ జిల్లా టార్నీకి అవకాశం కల్పిస్తామన్నారు. క్రీడాకారుడు శివ పదవ తరగతి ఫలితాల్లో 9.8జీపీఏ సాధించినందుకు సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రికెట్ అధ్యక్షులు పెద్ది ప్రవీణ్ గౌడ్, ఉపాధ్యక్షులు రఘురాం, కార్యవర్గ సభ్యులు అభినవ వినయ్, కోచ్ మట్టేడ కుమార్ సందీప్ నేత్ర పాల్గొన్నారు.



ఇన్‌చార్జి ఎంపీడీఓగా హుస్సేన్

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మొగుళ్ళ పల్లి ఇంచార్జి ఎంపిడిఓగా మహబూబ్ హుస్సేన్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. చిట్యాల మండల పరిషత్ సూపరింటెండెంట్ గా పని చేసి ఇంచార్జి ఎంపిడిఓ గా మొగుళ్ళ పల్లి కి రాగ సిబ్బంది పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు

నవతెలంగాణ - ములుగు

ములుగు మండల రామచంద్రపురం గ్రామంలో మండల అధ్యక్షులు ఎండి చాంద్ పాషా ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన ఎన్నికల ప్రచార కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల ఇంఛార్జిలు, ములుగు జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బానోత్ రవిచందర్, సహకార సంఘ అధ్యక్షులు బొక్క సత్తిరెడ్డి హాజరైయ్యారు. రామచంద్రపురం గ్రామ బీఆర్ఎస్ నుండి సుమారు 30 కుటుంబాలకు పైగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి రవిచందర్, సత్తిరెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ



మహబాద్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ గెలుపు కోసం కృషి చేయాలన్నారు. పార్టీలోకి చేరిన వారిలో బానోత్ రాజబాబు, ఎలుక నిరంజన్ రెడ్డి, గుగులోత్ కరణ్ సింగ్, భూక్యా అనిల్, కత్రోజు రమేష్, కోమండ్ల రఘు, కొలిపాక రవి, రాయకంటి లక్ష్మి నారాయణ, అవునూరి సుధాకర్, సాదు పరమేష్, ఓరుగంటి రమేష్, కొండి చంద్ర రెడ్డి లతో పాటు ఇంకా 20 కుటుంబాలు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్, ఎంపీటీసీ మావూరపు తిరుపతి రెడ్డి, ఎస్సిసెల్ మండల అధ్యక్షులు మట్టేవాడ తిరుపతి, క్లస్టర్ ఇంఛార్జి సాధం సాంబయ్య, గ్రామ అధ్యక్షులు రవి, ములుగు జిల్లా రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాల్లు, యూత్ నాయకులు అందరూ పాల్గొన్నారు.

పిల్లలకు సేవచేయడం ఒక గొప్ప భాగ్యం

జిల్లా సంక్షేమాధికారిణి జెమ్ స్వర్ణలత లెనిన

క్షేత్ర స్థాయిలో బాలల హక్కుల పరిరక్షణకు అంకితభావం తో పనిచేయాలి

బాలల సంక్షేమ సమితి చైర్ పర్సన్ కే వసుధ

నవతెలంగాణ - ములుగు

పిల్లలకు సేవచేయడం ఒక గొప్ప భాగ్యమని, క్షేత్రస్థాయిలో బాలల హక్కుల పరిరక్షణకు అంకితభావంతో పనిచేయాలని జిల్లా సంక్షేమాధికారిణి జెమ్ స్వర్ణలత లెనిన, బాలల సంక్షేమ సమితి చైర్ పర్సన్ కే వసుధ అన్నారు.శుక్రవారం జిలా కేంద్రం లో బాల రక్షాభవన్‌లో జిల్లా బాలల పరిరక్షణ అధికారి జే ఓంకార్ అధ్యక్షతన జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్ లైన్, బాల సదనం సిబ్బంది తో సమన్వయ సమావేశం జరిగింది. జిల్లా సంక్షేమాధికారిణి జెమ్ స్వర్ణలత లెనిన మాట్లాడుతూ.. ములుగు జిల్లాను బాలలకు స్నేహపూర్వకంగా తీర్చిదిద్దాలని



అన్నారు. శ్రీ దుర్గాబాయి దేశ్ ముఖ్ మహిళా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల హైదరాబాద్‌లో తల్లితండ్రులు చనిపోయిన అనాథలైన బాలికలు, పాక్షిక అనాథలు తల్లితండ్రులు సంరక్షించే స్థితిలో లేని నిరుపేద బాలికలకు పాలిటెక్నిక్ ఉచిత వసతితో కూడిన విద్య అందిస్తారన్నారు. అర్హులైన బాలికలు నేరుగా జిల్లా సంక్షేమాధికారి కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని అన్నారు. లేదంటే స్థానిక అంగన్వాడీ టీచర్లను సంప్రదించి జిల్లా బాలల పరిరక్షణ విభాగంకు దరఖాస్తులను సమర్పించాలని కోరారు. అనంతరం బాలల సంక్షేమ సమితి చైర్ పర్సన్ కే వసుధ మాట్లాడుతూ బాలల పరిరక్షణ లో పనిచేస్తున్న అన్ని శాఖల ఉద్యోగుల మధ్య సమన్వయం ఉండేలా అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. జిల్లా లో బాల సదనం ప్రారంభం అయిందని, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్‌లైన్ ద్వారా రెస్క్యూ చేయబడిన పిల్లలను బాల సదనంలో పునరావాసం కల్పించే ప్రక్రియ, తిరిగి పిల్లలను తల్లి దండ్రులు లేదా సంరక్షకులకు అప్పగించే ప్రక్రియను నిర్వహించాలని సూచించారు. జిల్లాలో బాలల హక్కుల పరిరక్షణ కొరకు పాటు పడాలని అన్నారు. అనంతరం జిల్లా బాలల పరిరక్షణ అధికారి జే ఓంకార్ మాట్లాడుతూ జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్ లైన్ ద్వారా బాలల హక్కుల పరిరక్షణకు అందించిన సేవల గురుంచి వివరించారు. ఈ కార్యక్రమంలో బాలల సంక్షేమ సమితి సభ్యులు మధు, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్ లైన్, బాల సదనం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సాయి సహస్ర రైస్ టెక్ మిల్ సీజ్

12 కోట్ల ప్రభుత్వ బియ్యం ఎగనామం

జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రాంపతి

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా కేంద్రంలో ఉన్న సాయి సహస్ర రైస్ టెక్ మిల్లు వారు 2019-20లో సుమారు రూ.12 కోట్ల విలువైన బియ్యాన్ని ప్రభుత్వానికి అప్పగించకుండా ఎగనామం పెట్టి తన స్వలాభం కోసం సొంతంగా వ్యాపారం చేసుకొని ప్రభుత్వ ఆదేశాన్ని దిక్కరించి జాప్యం చేస్తున్నారు.

దీంతో శుక్రవారం అట్టి మిల్లును జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రాంపతి జప్తుచేయటం జరిగింది. ఏ రైతు కూడా ఇట్టి మిల్లులో ధాన్యం అమ్మి మోస పోవ ద్దన్నారు. ప్రస్తుతం ఇప్పటివరకు మిల్లులో అందాజా సుమారు రూ.6 కోట్ల విలువైన దాన్యం బియ్యం ఉ న్నట్లు తెలిపారు. మిల్లు యజమాని రైతుల వద్ద డైరెక్ట్ కొనుగోలు చేసిన ధాన్యం విలువ తమకు తెలియదని రైతులకు ఎంత అప్పు ఉన్నది తెలియా ల్సి ఉందన్నారు.

ఒక సిరాచుక్క లక్ష మెదళ్లకు కదలిక

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఒక సిరాచుక్క లక్ష మెదళ్లకు కదలిక అని యునైటెడ్ ఫోరమ్ సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్,కాటారం డివిజన్ కన్వీనర్ చింతల కుమార్ యాదవ్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో ఘనంగా పత్రిక దినోత్సవం నిర్వహించి మాట్లాడారు ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవాన్ని మే 3వ, తేదీన యునెస్కో మొదట నిర్వహించిందన్నారు. ఆఫ్రికా ఖండంలోని నమీబియా దేశపు విండో హాక్ నగరంలో 1991,ఏప్రిల్ 29 నుండి , మే 3 వరకు నిర్వహించిన సమావేశంలో పత్రికాస్వేచ్ఛకు సంబంధించిన పలు తీర్మానాలను చేశారని చెప్పారు. స్వేచ్ఛాయుతమైన స్వాతంత్ర మైన ప్రపంచ వ్యాప్తంగా బహుళ జాతులను సమన్వయానికి మాధ్యమంగా ప్రజాస్వామ్యం వర్ధిల్లడానికి ఆర్థిక అభివృద్ధిని పౌరుల ప్రాథమిక హక్కు అయినా పత్రికా స్వేచ్ఛను పరిధ విల్లడం అవసరమన్నారు. బావ స్వేచ్ఛ ప్రకటన స్వేచ్ఛగా అభిప్రాయాలను కలిగి ఉండటం ప్రపంచంలో పత్రిక పౌరుని ప్రాథమిక హక్కని అన్నారు. దేశంలో కానీ సమాజంలో కానీ పత్రికా స్వేచ్ఛను నియంత్రించి ఉంటే ఆ సమాజం



అంధకారంలోకి వెళ్లేదన్నారు.